



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11　సంచిక : 250　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : కాకినాడ　శనివారం 17 మే 2025　వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :250　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : KAKINADA　SAT 17 MAY 2025　PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ
- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (%×జఙు%) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టు వివరాలు - ఉపాధి అవకాశాలు**

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్

వివరాలు 2లో..

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు
# వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- వల్లభనేని వంశీకి ఈ నెల 29 వరకు రిమాండ్
- నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నూజివీడు కోర్టు ఉత్తర్వులు
- వంశీ అనుచరుడు మోహన్ రంగారావు కూడా రిమాండ్
- పీటీ వారెంట్‌కు కోర్టు అనుమతి



పెన్ పవర్ డెస్క్:నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన కేసు లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వంశీ అనుచరుడు మోహన్ రంగారావుకు కూడా నూజివీడు కోర్టు ఇదే విధమైన ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, ఏలూరు జిల్లా పరిధిలోని బాపులపాడు మండలంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారన్న ఆరోపణలపై వల్లభనేని వంశీ, మోహన్ రంగారావులపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి విచారణ చేపట్టిన నూజివీడు న్యాయస్థానం, ఇరువురికీ మే 29వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా, ఈ కేసులో నిందితులుగా ఉన్న వీరిద్దరిపై ప్రొడక్షన్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్ జారీ చేసేందుకు కూడా కోర్టు అనుమతి మంజూరు చేసినట్లు సమాచారం. తదుపరి దర్యాప్తులో

వివరాలు 2లో..

# ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



- నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరణ
- ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వలేమన్న న్యాయస్థానం
- ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందన్న కోర్టు

పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీంకోర్టు ఈరోజు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ముందస్తు బెయిల్‌ను నిరాకరించింది. ఈ నేపథ్యంలో, ఈ ఇద్దరు దాఖలు చేసిన

వివరాలు 2లో..

## మళ్లీ పంజా విసురుతున్న కరోనా..
# హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- ఆసియాలో మళ్లీ కోవిడ్ అలజడి.. పలు దేశాల్లో పెరుగుతున్న కేసులు
- హాంగ్‌కాంగ్‌లో ఏడాది గరిష్ఠానికి చేరిన కేసులు.. మరణాలు
- సింగపూర్‌లోనూ భారీగా పెరిగిన కేసులు.. ఆసుపత్రి చేరికలు
- ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమని ఆరోగ్య నిపుణుల అంచనా
- వేసవిలోనూ వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో అప్రమత్తత అవసరం



పెన్ పవర్ డెస్క్:ఆసియాలోని పలు దేశాల్లో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్, సింగపూర్ నగరాల్లో కోవిడ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని అక్కడి ఆరోగ్య అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిణామం ఆసియా వ్యాప్తంగా ఆందోళనలకు దారితీస్తోంది. హాంగ్‌కాంగ్‌లో ప్రస్తుతం వైరస్ కేసులు 'చాలా ఎక్కువగా'

వివరాలు 2లో..

# కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్: 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల సంయుక్త చర్యలు
- గత 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం
- షోపియాన్, ట్రాల్ ప్రాంతాల్లో రెండు వేర్వేరు ఆపరేషన్లు
- ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో వ్యూహాలు సమీక్షించామన్న అధికారులు
- కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలిస్తామన్న ఐజీపీ



పెన్ పవర్ డెస్క్:కశ్మీర్ లోయలో భద్రతా బలగాలు ఉగ్రవా దులపై ఉక్కుపాదం మోపాయి. గత 48 గంటల్లో చేపట్టిన రెండు వేర్వేరు ఆపరేష్‌న్లలో ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబె ట్టినట్లు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు,

వివరాలు 2లో..

# మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...
## కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

- ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ముందస్తు బెయిల్ సుప్రీంకోర్టులో డిస్మిస్
- ఇద్దరినీ అరెస్ట్ చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసులు
- గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా
- మద్యం కేసులో ఈడీ ఎంట్రీ, కసిరెడ్డి వాంగ్మూలానికి పిటిషన్

వివరాలు 2లో..



# చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి
## రష్యా మంత్రి సంచలన ఆరోపణలు



- చైనా, భారత్ మధ్య వైషమ్యాల సృష్టికి పాశ్చాత్య దేశాలు పాల్పడుతున్నాయన్న లావ్రోవ్
- చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహిస్తున్నాయని వెల్లడి
- ప్రాధాన్యత సంతరించుకున్న లావ్రోవ్ వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:భారత్ మరియు చైనాల మధ్య వైషమ్యాలు సృష్టిం చేం దుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపిం చారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో

వివరాలు 2లో..

# వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్



పెన్ పవర్ డెస్క్: వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం (మే 16) సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ

వివరాలు 2లో..

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం... ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మూడు రోజుల సిట్ విచారణ అనంతరం అరెస్టు చేసిన అధికారులు
- ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- ఈ కేసులో ఏ31, ఏ32 నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యా ప్తులో నేడు కీలక పరిణామం చోటుచేసు కుంది. సుదీర్ఘ విచార ణ అనంతరం, నాటి ముఖ్య మంత్రి కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ్‌రెడ్డితో

వివరాలు 2లో..

# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది
## పాక్‌కు రాజ్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్!

- ఆపరేషన్ సిందూర్ ట్రైలరేనన్న రాజ్‌నాథ్ సింగ్
- సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని వ్యాఖ్య
- ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తే పాక్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిక
- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ దిగివచ్చిందన్న రక్షణ మంత్రి
- 23 నిమిషాల్లోనే పాక్‌లో ఉగ్ర మూకలను దెబ్బతీశామని వెల్లడి
- పాక్‌కు IMF నిధులపై రాజ్‌నాథ్ అభ్యంతరం



పెన్ పవర్ డెస్క్:'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగిసిపోలేదని, ప్రపంచం ఇప్పటివరకు చూసింది కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని, సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి సినిమా చూపిస్తాయని రక్షణ

వివరాలు 2లో..

# బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...
## హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన విజయవాడ వీధులు
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆగరు - నిలవరు

వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి.

### గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఫలితాలప్పుడే...

కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.

### సమావేశాలు ఏర్పాటు చేసినా...

ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతన్షమని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు.

### అధికారంలో ఉన్ననాళ్లు...

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, చైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ... హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:**విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు జాతీయ సమైక్యత, సమగ్రత స్ఫూర్తిని ఇనుమడింపజేశాయి.

### మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం: చంద్రబాబు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. "మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా గట్టిగా జవాబిచ్చాం. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి యువకులు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు.

### దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారు: పవన్ కల్యాణ్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. "వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది" అని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి వీరులు దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

## వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్

- మొదటి పేజీ తరువాయి

హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్?గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్?లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఏస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు.
ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

## చైనాపై భారత్ ను ఉసిగొల్పాలని పాశ్చాత్యదేశాలు ప్రయత్నిస్తున్నాయి

- మొదటి పేజీ తరువాయి

చైనా వ్యతిరేక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ఈ రెండు ఆసియా పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. చైనాకు వ్యతిరేకంగా భారత్ ను ఎగదోయడమే వాటి అజెండా అని మండిపడ్డారు.
ఆసియాన్ ప్రాంతీయ వ్యవహారాల్లో ఏకాభిప్రాయాన్ని దెబ్బతీసి, విభజన గ్రూపులను ప్రోత్సహించడం ద్వారా ఆసియాన్ పాత్రను తగ్గించేందుకు పాశ్చాత్య శక్తులు ప్రయత్నిస్తున్నాయని లావ్రోవ్ హెచ్చరించారు. ఆసియాన్‌లో ఉమ్మడి మైదానం మరియు ఏకాభిప్రాయం కోసం అన్వేషణను పక్కనపెట్టి, కొన్ని ఆసియాన్ దేశాలను ప్రత్యేకమైన, ఘర్షణాత్మక ఫార్మాట్‌లలోకి ప్రలోభపెడుతున్నారని ఆయన విమర్శించారు. లావ్రోవ్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో పెరిగిన ఉద్రిక్తతలను, ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు మరియు రష్యా, చైనా మధ్య సంబంధాలలో నెలకొన్న పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయి. ఆసియాన్ దేశాలు మరియు భారత్, చైనా వంటి దేశాలు ఈ ఆరోపణలకు ఎలా స్పందిస్తాయో చూడాల్సి ఉంది.

# మళ్లీ పంజా విసురుతున్న కరోనా.. హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని నగర ఆరోగ్య పరిరక్షణ కేంద్రంలోని అంటువ్యాధుల విభాగం అధిపతి అల్బర్ట్ స్థానిక మీడియాకు తెలిపారు. ఇటీవల కాలంలో హాంగ్‌కాంగ్‌లో శ్వాసకోశ నమూనాల్లో కోవిడ్ పాజిటివ్‌గా తేలుతున్న వారి శాతం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే అత్యధిక స్థాయికి చేరింది. మే 3తో ముగిసిన వారంలో తీవ్రమైన కేసులు, మరణాలు కూడా దాదాపు ఏడాది గరిష్ఠ స్థాయికి చేరి 31గా నమోదయ్యాయని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత రెండేళ్లలో చూసినంత తీవ్రస్థాయిలో ప్రస్తుత వ్యాప్తి లేనప్పటికీ, మురుగునీటిలో పెరుగుతున్న వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత వైద్య సంప్రదింపులు, ఆసుపత్రులలో చేరికలు వంటివి 70 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరంలో వైరస్ చురుకుగా వ్యాపిస్తోందని సూచిస్తున్నాయి.

### సింగపూర్‌లో 14వేలకు పైగా కేసులు

ఆసియా ఆర్థిక కేంద్రంగా పేరొందిన సింగపూర్ కూడా కోవిడ్ విషయంలో అప్రమత్తమైంది. నగర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో తొలిసారిగా ఇన్ఫెక్షన్ల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. మే 3తో ముగిసిన వారంలో అంతకుముందు ఏడు రోజులతో పోలిస్తే కేసుల సంఖ్య 28 శాతం పెరిగి 14,200కు చేరింది. రోజువారీ ఆసుపత్రి చేరికలు కూడా సుమారు 30 శాతం పెరిగాయి. సాధారణంగా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పుడు మాత్రమే సింగపూర్ ఆరోగ్య శాఖ వివరాలను వెల్లడిస్తుంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్లు మహమ్మారి సమయంలో ఉన్నంత వేగంగా వ్యాపించేవి లేదా మరింత తీవ్రమైనవి అనడానికి ఆధారాలు లేవని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.
గత కొన్ని నెలలుగా ఆసియా వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో ఈ రెండు ప్రధాన నగరాల్లో తాజా ఉద్ధృతి ఆందోళన కలిగిస్తోంది. టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారు బూస్టర్ డోసులు వేసుకోవాలని ఆరోగ్య అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా క్రియాశీలంగా ఉండే ఇతర శ్వాసకోశ వ్యాధుల మాదిరిగా కాకుండా, ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం ప్రవేశిస్తున్న తరుణంలో కోవిడ్ మళ్లీ విజృంభించడం, అధిక ఉష్ణోగ్రతలలో కూడా వైరస్ పెద్ద సంఖ్యలో ప్రజలను అనారోగ్యానికి గురిచేయగలదని స్పష్టం చేస్తోంది.

### కరోనా బారిన గాయకుడు

ఇదిలా ఉండగా, హాంగ్‌కాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కూడా కోవిడ్ బారిన పడ్డారు. దీంతో ఈ వారం చివర్లో తైవాన్‌లోని కాయోషియంగ్‌లో
జరగాల్సిన తన కచేరీలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని కచేరీ నిర్వాహకులు చైనా సోషల్ మీడియా వేదిక వీబోలో గురువారం తెలిపారు. చైనాలో కూడా గత ఏడాది వేసవిలో నమోదైన గరిష్ఠ స్థాయికి కోవిడ్ కేసులు చేరే అవకాశం ఉందని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గణాంకాలు సూచిస్తున్నాయి. మే 4తో ముగిసిన ఐదు వారాల్లో దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో రోగ నిర్ధారణ కోసం వచ్చిన రోగులలో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువైంది. థాయ్‌లాండ్‌లో ఈ ఏడాది రెండు క్లస్టర్ వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయని, ఏప్రిల్‌లో జరిగిన వార్షిక సాంగ్‌క్రాన్ పండుగ తర్వాత కేసులు పెరిగాయని ఆ దేశ వ్యాధి నియంత్రణ విభాగం నివేదించింది.

## మద్యం స్కాంలో కసిరెడ్డి వాంగ్మూలానికి కోర్టు గ్రీన్ సిగ్నల్...

# కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు వేగంగా చోటుచేసుకుం టున్నాయి. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వారి ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో, వారి అరెస్టుకు మార్గం సుగమమైంది. మరోవైపు, ఇదే కేసులో మరో కీలక వ్యక్తిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు ఏసీబీ కోర్టు పచ్చజెండా ఊపింది. మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ దశలో జోక్యం చేసుకుంటే దర్యాప్తునకు ఆటంకం కలిగే అవకాశం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడినట్లు సమాచారం. దీంతో, సుప్రీంకోర్టు ఉత్తర్వులు అందిన వెంటనే వీరిద్దరినీ అరెస్టు చేసేందుకు పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిని సిట్ అధికారులు గత మూడు రోజులుగా విడివిడిగానూ, కలిపి కూడా విచారిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఇద్దరు వ్యక్తులు ముఖ్యమంత్రి కార్యాలయంలో చక్రం తిప్పారనే ఆరోపణలున్న నేపథ్యంలో, వీరి అరెస్టు రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చనీయాంశంగా మారింది.ఇదే కేసులో మరొక కీలక పరిణామంగా, రాజ్ కసిరెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేయడానికి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని రాజ్ కసిరెడ్డిని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయి. దర్యాప్తులో భాగంగా అనేక మంది పాత్ర వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, ఈ కేసులో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. రాజ్ కసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకునేందుకు
అనుమతి కోరుతూ ఈడీ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై కూడా ఈ నెల 19న విచారణ జరగనుంది.ఇక, మద్యం కుంభకోణం కేసులో ఏ3 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీ కస్టడీ పిటిషన్‌పైనా ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, ఈ పిటిషన్‌పై విచారణను కూడా ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. మూడు రోజుల క్రితం అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న బాలాజీ నుంచి మరింత కీలక సమాచారం రాబట్టేందుకు అధికారులు కస్టడీ కోరుతున్నారు. దాదాపు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని అధికారులు కోర్టును అభ్యర్థించినట్లు సమాచారం.
కాగా, ఈ నెల 19న జరగబోయే విచారణలు ఈ కేసు గమనంలో మరింత కీలకం కానున్నాయి.

# ఏపీ లిక్కర్ స్కామ్... సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

- మొదటి పేజీ తరువాయి

పిటిషన్లను కొట్టివేసింది. ప్రస్తుతం దర్యాప్తు కీలక దశలో ఉన్నందున బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది.
ఇక, వీరికి గతంలో ఏపీ హైకోర్టు కూడా ముందస్తు బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో హైకోర్టు తీర్పును ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా ధర్మాసనం విచారించింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని న్యాయస్థానం పేర్కొంది. అందుకే బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## నకిలీ ఇళ్ల పట్టాల కేసు

## వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.
పలు కేసుల్లో వల్లభనేని వంశీకి బెయిల్ వచ్చినప్పటికీ, మరికొన్ని కేసుల్లో రిమాండ్ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆయన ఇప్పట్లో విడుదలయ్యే అవకాశాలు తక్కువే.

## కశ్మీర్‌లో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్: 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతం

- మొదటి పేజీ తరువాయి

సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో కశ్మీర్ ఐజీపీ వీకే బిర్ది కుమార్, విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి, సీఆర్పీఎఫ్ ఐజీ మితేష్ జైన్ పాల్గొన్నారు. ఐజీపీ వీకే బిర్ది కుమార్ మాట్లాడుతూ, "కాశ్మీర్ లోయలో పెరిగిన ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో అన్ని భద్రతా దళాలు తమ వ్యూహాలను సమీక్షించుకున్నాయి. ఈ సమీక్ష అనంతరం ఆపరేషన్లపై మరింత దృష్టి సారించాం. ఈ సమన్వయం, పెరిగిన ఏకాగ్రతతో గత 48 గంటల్లో రెండు విజయవంతమైన ఆపరేషన్లు నిర్వహించాం. షోపియాన్‌లోని కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఈ ఆపరేషన్లలో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.విక్టర్ ఫోర్స్ జీఓసీ మేజర్ జనరల్ ధనంజయ జోషి కెలార్, ట్రాల్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ల గురించి వివరిస్తూ, ఈ రెండు ఆపరేషన్ల సమయంలో భద్రతా దళాలు ఎదుర్కొన్న సవాళ్లను ప్రస్తావించారు. "మే 12న కెలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాద బృందం సంచరిస్తున్నట్లు మాకు సమాచారం అందింది. మే 13 ఉదయం, కొంత కదలికను గుర్తించిన మా బృందాలు ఉగ్రవాదులను హెచ్చరించగా, వారు కాల్పులతో ప్రతిస్పందించారు. మా దళాలు వారిని మట్టుబెట్టాయి" అని ఆయన వివరించారు."ట్రాల్ ప్రాంతంలోని ఒక గ్రామంలో రెండో ఆపరేషన్ జరిగింది. మేము గ్రామాన్ని చుట్టుముడుతుండగా, ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో స్థానాలు ఏర్పరచుకుని మాపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, గ్రామస్తులైన పౌరులను రక్షించడం మాకు పెద్ద సవాలుగా మారింది. ఆ తర్వాత ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాం. హతమైన ఆరుగురు ఉగ్రవాదుల్లో షాహిద్ కుట్టే అనే వ్యక్తి ఒక జర్మన్ పర్యాటకుడిపై దాడితో సహా రెండు పెద్ద దాడుల్లో పాల్గొన్నాడు. నిధుల సమీకరణ కార్యకలాపాల్లో కూడా అతడి ప్రమేయం ఉంది" అని మేజర్ జనరల్ ధనంజయ జోషి తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ ట్రైలరే, అసలు సినిమా ముందుంది

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరుపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న భారత వైమానిక దళ (IAF) స్థావరంలో శుక్రవారం ఎయిర్ వారియర్స్, భద్రతా దళాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అందరూ ఇప్పటిదాకా చూసింది ఒక ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినప్పుడు భారత సాయుధ దళాలు పూర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో కలిసి వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి, ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నిర్వహించినందుకు దళాలను అభినందించారు.తమ గడ్డపై ఉగ్రవాద ఫ్యాక్టరీలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మోస్ క్షిపణి శక్తిని పాకిస్థాన్ గుర్తించక తప్పలేదని అన్నారు. "పదేపదే నేరాలు చేసేవారిని ఎలాగైతే నిఘాలో ఉంచుతారో, అలాగే పాకిస్థాన్‌ను కూడా మేము ప్రొబేషన్‌లో ఉంచాం. కాల్పుల విరమణ అంటే చర్యలు పూర్తిగా ఆగిపోయినట్టు కాదు. ఒకవేళ పాకిస్థాన్ తన పద్ధతులు మార్చుకోకుండా మళ్లీ దుస్సాహసాలకు పాల్పడితే, మన దళాలు గట్టి గుణపాఠం చెబుతాయి... మళ్లీ చెబుతున్నా!" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు."మన దేశంలో 'పగటిపూట చుక్కలు చూపించడం' అనే ఒక సామెత ఉంది. మేడ్ ఇన్ ఇండియా బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు 'రాత్రి చీకటిలో పగటి వెలుగు' చూపించింది" అంటూ రాజ్‌నాథ్ సింగ్ గర్జించగా, దళాలు హర్షధ్వానాలతో మద్దతు తెలిపాయి. "పాకిస్థాన్‌లో పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని అణచివేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు సరిపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో మీరు చేసిన పని మా అందరికీ గర్వకారణం" అని ఆయన సైనికులను ఉద్దేశించి అన్నారు.దేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే వారిని క్షమించే ధోరణికి బదులు, కఠినంగా శిక్షించే చర్యలకు ప్రాధాన్యతనిచ్చే భారతదేశ నూతన భద్రతా సిద్ధాంతాన్ని పునరుద్ఘాటిస్తూ, ప్రపంచంలో ఎక్కడైనా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించి, దానికి బాధ్యులైన వారిని శిక్షిస్తామని ఆయన ప్రతినబూనారు. "ఆపరేషన్ 'సిందూర్' అంటే, అది కేవలం అలంకరణకు చిహ్నం కాదని, మీ పరాక్రమానికి, దృఢ సంకల్పానికి నిదర్శనమని మీరు ప్రపంచానికి చాటిచెప్పారు" అని సైనికులతో అన్నారు.అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%) ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కార్యక్రమంలో భాగంగా పాకిస్థాన్‌కు నిధులు సమకూర్చడాన్ని కూడా రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. "అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అందుకున్న నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసమే ఖర్చు చేస్తుంది" అని ఆయన ఆరోపించారు. బెయిలౌట్ ప్యాకేజీపైనే ఎక్కువగా ఆధారపడుతున్న పాకిస్థాన్‌కు %×వీఖీ% ఇటీవల 1.023 బిలియన్ డాలర్ల రెండో విడత నిధులను విడుదల చేసిన విషయం గమనార్హం.

# ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం... ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

పాటు, అప్పటి సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వీరిని విచారించిన సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో వీరి ప్రమేయంపై స్పష్టత వచ్చిన తర్వాత ఈ సాయంత్రం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. దాదాపు తొమ్మిది గంటల పాటు వీరిద్దరినీ సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.ఈ కేసులో ధనుంజయ్‌రెడ్డి ఏ31 నిందితుడిగా, కృష్ణమోహన్‌రెడ్డి ఏ32 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఇదే కేసులో వీరికి ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా తగిన ఆధారాలు ఉన్నాయని, దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ఈ సమయంలో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే అది దర్యాప్తు అధికారి విచారణకు ఆటంకం కలిగించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా వీరి ముందస్తు బెయిల్ అభ్యర్థనను తిరస్కరించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, రెగ్యులర్ బెయిల్ కోసం నిబంధనలు, మెరిట్స్ ఆధారంగా హైకోర్టు లేదా ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు సూచించింది.వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ కేసులో, నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డితో పాటు భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను కూడా సిట్ ఇటీవల నిందితుల జాబితాలో చేర్చింది. ఈ కేసులో ఏ33 నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీని సిట్ అధికారులు మంగళవారమే అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.
గతంలో ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, విచారణకు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే విజయవాడలోని సిట్ కార్యాలయంలో గత మూడు రోజులుగా వీరి విచారణ కొనసాగింది. తాజాగా సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో వీరి అరెస్టుకు మార్గం సుగమమైంది.

## ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలు చూశారు

- మొదటి పేజీ తరువాయి

పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

### తిరిగి వస్తున్న పరిశ్రమలు %-% ప్రభుత్వ లక్ష్యాలు

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి," అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు.
రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు.
గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఇసుక అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు



**వై రామవరం, పెన్ పవర్,మే 16:** మండలంలోని పనసల పాలెం పంచాయితీ బూరుగువాడ గ్రామంలో పెద్దేరు ప్రక్కన అక్రమంగా సేకరించిన ఇసుకను ఎవరైనా తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని వై.రామవరం తహసిల్దార్ పి.వేణుగోపాల్ హెచ్చరించారు.

అక్రమ ర్యాంపులు ఇసుక నిలువలు పట్టించుకోని సంబంధిత అధికారులు అనే శీర్షిక న గురువారం వెలువడిన కథనంపై మండల తహసిల్దార్ పి. వేణుగోపాల్ స్పందించి ఇసుక నిల్వ చేసిన ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిలువచేసిన అక్రమ ఇసుకను తరలిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా దందాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తహసిల్దార్ హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి

● మాజీమంత్రి బొత్స



**కాకినాడ.పెన్ పవర్ మే 16 :** కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వైసీపీ పక్ష శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉభయగోదావరి జిల్లాల వైసీపీ పార్టీ సమన్వయ సమీక్షా సమావేశం శుక్రవారం కాకినాడలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలను గత వైసీపీ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం 5జిల్లాలుగా విభజించడం జరిగిందన్నారు. 5జిల్లాల పార్టీ బాధ్యులు, ముఖ్యులతో సమావేశం జరిగిందన్నారు.గ్రామ, మండల,డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని, జూన్ 1నుండి 10వరకూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాబోయే 50రోజుల్లో పార్టీ సంస్థాగత సమావేశాలు జరపాలని,గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజా సమస్యలపై నిరసనలు, వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. స్థానిక నాయకత్వాల ఆధ్వర్యంలో రైతాంగానికి అండగా నిరసనలు చేపడతామని అన్నారు. ఆక్వా రంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారన్నారు. రైతాంగానికి అండగా ఉంటామని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్నా హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.బియ్యం అక్రమ రవాణా అడ్డుకోలేక పోయారన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పనులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.ప్రజలు 40శాతం ఓట్లు వైసీపీ కి వేశారని, ప్రజలే వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి,ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ,జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీమంత్రి తోట నరసింహం,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎంపీ వంగా గీత, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, మాజీమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జ్యోతుల చంటిబాబు, ఎమ్మెల్సీ అనంతబాబు,దాడిశెట్టి రాజా, మార్గాని భరత్, పొన్నాడ సతీష్, కురసాల కన్నబాబు,చింతా అనూరాధ,రౌతు సూర్యప్రకాశ రావు,పండుల రవీంద్ర బాబు,జక్కంపూడి రాజా, ముదునూరి ప్రసాదరాజు, మేడపాటి షర్మిల, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ వంక రవీంద్ర, గాదం శ్రీదేవి, పిల్లి సూర్యప్రకాష్, కారుమూరి నాగేశ్వరరావు, సుంకర శివప్రసన్న, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# పలు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.



**కె గంగవరం పెన్ పవర్ మే 16:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.శుక్రవారం కే గంగవరం మండలంలోని పలు గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కే గంగవరం మండలంలోని గంగవరం గ్రామం ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దింశెట్టి వారి పాలెం,కోటిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోట, దంగేరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి రాజువేరు,కోట ,బట్లపాలిక గ్రామం నుండి కావూరి వారిపేట రోడ్డు , ఎర్రపోతవరం గ్రామం నుండి రాళ్లగుంట గ్రామం వరకు సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసి పైలాన్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కూడా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ యేసు రత్నం, వాసంశెట్టి సత్యం,కే గంగవరం సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ,కోట సర్పంచ్ మలిడి సుశీల, ఎంపిటిసి మెండి వెంకటేశ్వరరావు,ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కి వినతుల వెల్లువ

**కాకినాడ.పెన్ పవర్ మే.16 :** కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం ఐదవ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు. పెద్దఎత్తున ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 35 వినతులు స్వీకరించి వాటిలో అప్పటికప్పుడు 3 అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వేంకటేశ్వరరావు, తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,ఆనంద్ న్యూటన్, బి.ఆర్.యూ.సి.సి. మెంబెర్ ముత్యాల అనిల్,బండి నరేంద్ర,యాళ్ళ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# పలువురు మాజీ జవాన్లకు ఘన సన్మానం.

తిరంగ యాత్రలో పాల్గొన్న మంత్రి సుభాష్.





**కె గంగవరం పెన్ పవర్ మే 16:** ఉగ్రవాద నిర్మూలన లక్ష్యంగా భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అఖండ విజయం దేశ ఔన్నత్యానికి, దేశ సమగ్రతకు నిదర్శనమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఆపరేషన్ సింధూర్ విజయం దేశ సుస్థిరతకు, ఐక్యతకు నిదర్శనం అని,ఆపరేషన్ సింధూర్ లో త్రివిధ దళాల శౌర్యం,ధైర్యం త్యాగాలకు అద్దం పడుతుందన్నారు.శుక్రవారం కె.గంగవరం మండలం ఎర్రపోతవరం గ్రామంలో అమర జవాన్ లకు ఘన నివాళులు అర్పిస్తూ తిరంగ యాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ దేశ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహెూరాత్రులు శ్రమిస్తున్న వీర జవాన్ల సేవలు అనితర సాధ్యం అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలుగా ఎంతో సాహసోపేతంగా త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహ స్వప్నంలా నిలిచిందన్నారు.కోట్లాదిమంది భారతీయులు సగర్వంగా తలపై ఎత్తుకొని భారత్ కు జేజేలు పలుకుతున్నారన్నారు.త్రివిధ దళాలకు అండగా నిలిచిన దేశ ప్రజలందరికీ మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.తిరంగా యాత్రలో భారత్ మాతాకీ జై.. వందేమాతరం అంటూ అమర జవాన్లకు జోహార్లు అర్పించారు.ఈ తిరంగ యాత్రలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు అధికారులు,గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు.తొలుత భారత సైన్యంలో వివిధ హెూదాలలో పనిచేసి పదవి విరమణ పొందిన జవానులు లంక సత్యనారాయణ, కే కృష్ణమూర్తి, ఏలూరి భద్ర రావు, టేకుమూడి నాగేశ్వరరావు లను మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్,అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో పూలమాలలు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఘనం గా మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు పుట్టినరోజు వేడుకలు





**పాల్గొన్న పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు.**

**ఏజన్సీ టైగెర్ కరాటం రాంబాబు.**

**జనసేనజిల్లాకార్యదర్శి,ప్రధానకార్యదర్శులు గడ్డమనగు రవికుమార్,కరాటం సాయి.**

**టి.నర్సాపురం, పెన్ పవర్, మే 16:** మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు జన్మదిన వేడుకలనుశుక్రవారం మండల జనసేన పార్టీ శ్రేణులు ఘనం గా నిర్వహించారు.మొదటగా టి.నర్సాపురం వద్ద పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి పూల బోకేలతో, పూలతో స్వాగతం పలికి,సత్కరించారు. అనంతరం టి.నరసాపురం నుండి ఎపిగుంట మరియు శ్రీ రామవరం వరకు కార్లు బైకులతో ర్యాలీ సాగింది. అనంతరం ఎపిగుంట గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం కి అడపా నాగరాజు కూటమి నాయకులతో చేరుకున్న ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామవరం గ్రామం లో మండల ప్రెసిడెంట్ నాగరాజు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమ వేదికవద్దకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,కరాటం రాంబాబు,ముఖ్య నాయకులూ చేరుకున్నారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు టి.నరసాపురం లో జనసేన పార్టీ ని ఇంత బలం గా తయారు చేసిన మండల అధ్యక్షులు నాగరాజుకు మొదటగా పోలవరం నియోజకవర్గ ప్రజలు,కూటమి నాయకులూ తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అధికారం లోకి వచ్చిన సంవత్సర కాలం లో ఎన్నో రకాల సమస్యలను తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం అని,ఎన్డీయే ప్రభుత్వం యొక్క అభివృద్ధి ని ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం అన్నారు. మరో నాలుగేళ్లు కూడా ప్రజల్లో ఉంటూ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం అంటే జీవిత కాలం గుర్తుండేలా నియోజకవర్గం లో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మండల పార్టీల అధ్యక్షులు,నాయకులూ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ




సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏవీకే చైతన్య, డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో జాతీయ డెంగ్యూ దినోత్సవంకార్యక్ర మాన్ని పురస్కరించుకొని డెంగ్యూ నిర్మూలన గురించిఅవగాహన ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు,

ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రావడానికిఈడిస్ అనే దోమ కారణమని,ఈవ్యాధి ఒక మనిషి నుంచి ఒక మనిషికి దోమలు కుట్టడం వల్ల వ్యాపిస్తుందని డెంగ్యూ వ్యాధి సోకిన తర్వాత నిర్లక్ష్యం చేస్తే మరణం సంభవిస్తుందని కావున ప్రజలందరూ ఇంటి పరిసరాల్లో ఇంటి లోపల నీటి నిలవలు లేకుండా జాగ్రత్త పడాలని తద్వారా డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని ప్రతి ఒక్కరూ నిలవనీటిని పరిశీలించడం,శుభ్రం చేయడం,నీటి టొట్టి పైమూతపెట్టడం

చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం పి. హెచ్.సి. ఎం పి హెచ్ ఓ వై.ఎస్.రాయుడు, పి హెచ్ ఎన్ ఆది లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కే. సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ స్వరూపా రాణి, , ఫార్మసీ ఆఫీసర్ నగేష్, ఎల్.టి శిల్ప సౌందర్య, హెల్త్ అసిస్టెంట్ సూర్యచంద్ర, ఏఎన్ఎంలు ఎస్కే. మునిషా, ఎస్కే. సలీమా, కృష్ణవేణి, విశాలాక్షి,సంధ్య, పిహెచ్సి ఓపి సిబ్బంది నాగమణి,మాధురి, ఆశకార్యకర్తలు ఎం. దేవి, కె. రాణి,లలిత, రవళి,విజయ మరియు ప్రజలు పాల్గొన్నారు,

## ఆగిపోయిన ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు





వై రామవరం, పెన్ పవర్, మే 16 : ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ద్వారా ప్రజలకు అందే సేవలు ఉద్యోగుల సమ్మె కారణంగా 19 రోజులుగా నిలిచిపోయాయని స్థానికులు అంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. గ్రామ గ్రామాన వైద్య సేవలు అందించాలానే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ వైద్య మందిర్ సేవలు సమ్మె కారణంగా నిలిచిపోవడంతో వైద్య సేవలు పొందే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో 75 మంది, ఏ ఎస్ ఆర్ జిల్లా పరిధిలో 297 మంది సమ్మెలో పాల్గొన్నట్లు తెలిసింది. సమ్మె మొదలైన నాటి నుండి నేటి వరకు సబ్ సెంటర్లు తెరుచు కోలేదని స్థానికులు అంటున్నారు. 19 రోజులుగా సమ్మె చేస్తున్న అటు అధికారులు కానీ రాజకీయ నాయకులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని సమ్మె చేస్తున్న ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు,రాజకీయ నాయకులు స్పందించి ఉద్యోగుల న్యాయపర మైన డిమాండ్లపై చర్చించి, సమ్మె విరమింప జేయుటకు ప్రయత్నించ గలరని, అదేవిధంగా గ్రామాలలో రోగులకు వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుచున్నారు.

## కౌలు రైతు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం మండలంలో ఉన్న కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం సిసిఆర్సి కార్డులు కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల తాసిల్దార్ శ్రీనివాస్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ బుక్, ఫోటో తీసుకొని వాటి నకలను కాఫీలను తీసుకొని సంబంధించిన సచివాలయ విలేజ్ రెవెన్యూ అధికారి కి అందజేసినట్లయితే గుర్తింపు కార్డులు జారీ చేస్తారని తెలిపారు, అదే విధముగా అన్ని గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి సిసిఆర్సికార్డ్ జారీ చేసి రైతులకు అందజేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు,

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ నిర్మూలన సాధ్యం



ఆలమూరు, పెన్ పవర్,మే16:ప్రజల భాగస్వామ్యంతో సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు పాటిస్తూ ప్రతి వారం ఆరోగ్య సిబ్బంది నిర్వహించే డ్రైడేకు సహకరించడం ద్వారా డెంగ్యూ మహమ్మారి నిర్మూలించవచ్చునని కొత్తపేట అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎన్,లక్ష్మీస్నేహ, డి.సాయికిషోర్, బి.అనంత రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పీహెచ్‌సీ కార్యాలయాల ఆవరణతో పాటు ఆయా గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు, వైరస్ వ్యాప్తి నిరోధానికి తీసుకోవలసిన చర్యలను అధికారులు వివరించారు. దోమల కుట్టడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం డెంగ్యూ మహమ్మారిని తరిమికొట్టాలని, దోమలపై దండయాత్ర చేద్దాం అంటూ నినాదాలు చేస్తూ వైద్యారోగ్య సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. సీహెచ్‌ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం,శ్రీనివాసరావు, పి.ఉమ, ఆర్,బాలామణి పాల్గొన్నారు.

## అమెరికాలో గ్రాడ్యుయేషన్ పొందిన సందీప్ రాజ్.



ఆలమూరు, పెన్ పవర్,మే16:ఆలమూరు మండలంలోని బడుగువానిలంక గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ కుమార్ తనయుడు సందీప్ రాజ్ అమెరికాలో చదువుకుంటూ గ్రాడ్యుయేషన్ పట్టాను పొందియున్నారు. ఆయన గత రెండు సంవత్సరాలుగా అమెరికాలోని సెయింట్ లూయిస్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో విద్యను అభ్యసిస్తూ ఈ పట్టాను పొందారు. ఇతర దేశాల్లో ఉంటూ ఉన్నత ప్రతిభను కనబరిచిన సందీప్ రాజును పలువురు అభినందిస్తూ,ఇటువంటి ఉన్నత శిఖరాలను మరెన్నో అధిరోహించాలని కోరారు.

## అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు

### చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు



సీతానగరం, పెన్ పవర్, మే16:సీతానగరం మండలంలోని రఘుదేవపురం సీతానగరం మూడు బొమ్మల సెంటర్ రోడ్డులో గల మద్యం దుకాణాల వద్ద అనుమతి లేకపోయినా మద్యం తాగుతున్నారు అనే విషయం నిజంగా ఆందోళన కలిగించే అంశం అనుమతి లేని తాగుడు అడ్డాగా మారుతున్న మద్యం దుకాణాలు ఎక్సైజ్ శాఖ కి నిమ్మకు నీరెత్తినట్టుందా? అనే సందేహం ఎక్కడ కూడా చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకి దారితీస్తుంది, సీతానగరం మండలంలోని మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రభుత్వం ఆదాయం కోసం లక్ష్యాలు నిర్దేశిస్తుంటే కొందరు మాత్రం చట్టాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు, మద్యం షాపుల ఆవరణలో మద్యం సేవించడానికి అనుమతి లేదు కానీ బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ కొందరు అక్కడే మద్యం తాగుతున్నారు. ద దీనికి అడ్డు చెప్పేవారు కరువయ్యారు, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి సీతానగరం మూడు బొమ్మలు సెంటర్ మరియు రఘుదేవపురం దుకాణాల వద్ద ఇది సాధారణ దృశ్యంగా మారింది. కొందరు దుకాణం ముందు మరికొందరు ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో గుంపులుగా చేరి మద్యం సేవిస్తున్నారు ఉదయం నుంచి మొదలయ్యే ఈ తంతు రాత్రి వరకు కొనసాగుతోంది, దీనివల్ల సాధారణ ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై వెళ్లడానికి కూడా అసౌకర్యంగా ఉంటోంది , నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల్లో కేవలం అమ్మకాలు మాత్రమే జరపాలి అక్కడే కూర్చుని తాగడానికి ప్రత్యేక అనుమతి లైసెన్స్ ఉండాలి, దానికోసం బార్ లు లేదా రెస్టారెంట్లకు వేర్వేరు నిబంధనలు ఉన్నాయి, కొందరు యాజమాన్యులు ఎక్కువ అమ్మకాలు జరపాలని ఉద్దేశంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తుంటే మరి కొందరు వినియోగదారులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి , ఈ విషయంపై ఉన్నత స్థాయి అధికారులు మద్యం దుకాణాలపై దృష్టికి సారించాల్సిన అవసరం ఉంది, ఎక్సైజ్ శాఖ అధికారులు మరింత చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలిని మండల ప్రజలు కోరుతున్నారు,

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం.




ఏలేశ్వరం, పెన్ పవర్,మే16: స్థానిక దిబ్బలపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆసుపత్రి సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రధాన వైద్యురాలు ఎం సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను చెత్తాచెదారం లేకుండా, మురికి నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో త్రాగి విసిరి పారేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, నీటి తొట్టెలు ఉంటే వెంటనే వాటి లో నీటిని తొలగించి నిర్మూలించాలన్నారు. దోమల పుట్టుకకు కారణమైన అన్ని అవకాశాలను తొలగించేందుకు పరిశుభ్రత ఒక్కటే మార్గం అన్నారు. బ్రీడింగ్ సోర్సెస్ ని గుర్తించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని, ప్రతి శుక్రవారం న డ్రై డే గా పాటించాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని అన్నారు. డెంగ్యూ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ డెంగ్యూ అనేది వైరల్ ఫీవర్ అని, ఇది ఏడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాప్తిస్తుందని, ఈ దోమ పగటిపూట కుడుతుందని అన్నారు. అలాగే ఈ దోమ కాటు వలన ఒక్కొక్కసారి ప్లేట్లెట్స్ పడిపోయి రోగి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, కాబట్టి దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి డెంగ్యూ నివారణ పై తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమల నివారణకు తగు సూచనలు ఇస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి సిబ్బంది ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్.విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ వి. సూర్యకాంతం, ఫార్మసిస్ట్ కె .మణికుమార్,డీఈవో సాయి దర్శన్,ల్యాబ్ టెక్నీషియన్ జ్యోతి,ఏ.ఎన్. ఎం లు,ఆశ వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ అవసరం

### మంత్రి నాదెండ్ల మనోహర్ కు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపిన తెలుగు యువత ప్రధాన కార్యదర్శి: బొక్కా ప్రసాద్

కొత్తపేట,పెన్ పవర్ మే16:సామాన్యులు ,నూతన దంపతులు నూతన రైస్ కార్డును పొందుటకు మ్యారేజ్ సర్టిఫికేట్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బంది పడుతున్నారనే విషయాన్నీ కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్'రేషన్ కార్డుకు మ్యారేజ్ సర్టిఫికెట్ లేనివారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ధృవ పత్రాలను స్వీకరించాలి' అనే అంశాన్ని వివిధ వార్తాపత్రికలకు తన అభిప్రాయాన్ని తెలియపరిచినారు,ఈ విషయాన్ని పై అధికారులు వరకు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలిసినదే.రేషన్ కార్డు కొరకు వారు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని ఇటీవల ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.వివిధ సోషల్ మీడియా మాధ్యమాలు ద్వారా పత్రిక విలేఖర్ల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఈ అభ్యర్థన పై స్పందిచిన ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొత్తగా పెళ్లైన దంపతులు, లేదా ఇప్పటికే ఒకే కుటుంబంలో ఉంటూ వేరే కాపురం పెట్టిన వారు తమ కార్డులను విభజించుకోవాలనేవారి కోసం స్ప్లిటింగ్ అవకాశం కల్పిస్తున్నారు. అయితే ఇలాంటి సేవ పొందడం కోసం గతంలో వివాహ ధ్రువీకరణ పత్రం అడిగేవారు,దాని కోసం లబ్ధిదారులు కాళ్లు అరిగేలా తిరుగుతూ,కొంత ఆర్థికంగా కూడా నష్టపోయిన సందర్భాలు ఉన్నవి అయితే ఇప్పుడు మ్యారేజీ సర్టిఫికేట్ అవసరం లేదని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నాదెండ్ల మనోహర్ ట్వీట్ చేశారు. ఈ విషయాన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడానికి కృషి చేసిన జర్నలిస్టులందరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్,రేషన్ కార్డుకు లబ్ధిదారులు దన్యవాదములు తెలిపారు.ఈ అభ్యర్థన పై త్వరితగతిన స్పందించిన ప్రభుత్వానికి,అధికారులుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో సచివాలయం ఉద్యోగులు

ఆధారాలతో ఎంపీటీసీలు ఫిర్యాదు






వై రామవరం, పెన్ పవర్,మే 16: మండలంలో ఉన్న చాలామంది సచివాలయం ఉద్యోగులు ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో ఉద్యోగాలు చేస్తున్నారని, ఎంపీటీసీ సభ్యులు గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు.

మండలంలో చాలా సచివాలయాలలో పలువురు సిబ్బంది ఫేక్ ఫేషియల్ అటెండెన్స్ తో విధులకు డుమ్మా కొట్టుచున్నారని, వీరిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో కే బాపన్న దొర స్పందిస్తూ శుక్రవారం నుండి ఉదయం 10 గంటలకు సచివాలయం నుండి ఫేషియల్ అటెండెన్స్ విధిగా పంపించాలన్నారు. సచివాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. మీరు చేసే తప్పులకు అధికారులమైన మేము మాటలు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సచివాలయంలో జనరల్ బాడీ మీటింగ్ లు ఎప్పుడు జరిగాయి, రికార్డులు ఏ విధంగా మెయింటెనెన్స్ చేస్తున్నారో తనిఖీ చేయడం జరుగుతుందని ఈవో ( పి ఆర్ అండ్ ఆర్డి ) శివకుమార్ అన్నారు. పంచాయతీ నిధులు ఏ విధంగా ఖర్చు చేసింది తనిఖీ చేయడం జరుగుతుందని, సచివాలయం సిబ్బంది రికార్డును కూడా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సచివాలయాలలో సిబ్బంది పనిచేయాలి అనుకుంటే పనిచేయండి లేదంటే ఏదో ఒక సెలవు పై వెళ్లిపోవచ్చు అని శివకుమార్ హెచ్చరించారు.

## ఎల్లవరంలో డెంగ్యూ పై అవగాహన ర్యాలీ...



అడ్డతీగల, పెన్ పవర్, మే 16: అడ్డతీగల మండలం ఎల్లవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. నాగ ప్రత్యూష ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ డే మే 16 నీ పురస్కరించుకుని ఎల్లవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రత్యూష గ్రామ ప్రజలకు కొన్ని సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మురికి నీటిని నిలవంచరాదని, నీటిని నిల్వచేసే డబ్బాలపై మూతలు పెట్టాలని, దోమలు పెరగకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, డెంగ్యూ, మలేరియా, బోదకాలు తదితర వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించాలని డాక్టర్ ప్రత్యూష ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .దేవి ప్రియాంక, పీహెచ్సీ విస్తీర్ణాధికారి శ్యాంబాబు, సబ్ యూనిట్ అధికారి అశోక్ మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి పీహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎం లు హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

ఐదు బైకులు స్వాధీనం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** మోటారు సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న దొంగను శుక్రవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు తన సిబ్బందితో కలిసి అరెస్టు చేశారు. ఇటీవల బైక్ దొంగతనాలపై జగ్గంపేట పోలీసులు పూర్తిస్థాయి నిఘా పెట్టారు. దీనిలో భాగంగా గంగవరం మండలం రామదేవపురం గ్రామానికి చెందిన ఎస్.రామకృష్ణ అనే యువకుడు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని గుర్తించి అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఐదు మోటారు సైకిళ్ళు స్వాధీన పరుచుకున్నారు. ముద్దాయిని పెద్దాపురం కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రఘునాధరావు తెలిపారు. చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. జగ్గంపేటలో అనుమానిత ప్రాంతాలపై ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టామని, రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేశామని, ముఖ్య కూడళ్లతోపాటు ప్రతిచోట సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ఎన్. పూజ, డాక్టర్ మురళీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం నిర్వహించారు. వైద్య సిబ్బందితో కలిసి రాజపూడి గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. రాజపూడి కూడలిలో మానవహారం నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. పరిశీలించండి – శుభ్రం చేయండి – మూతలు పెట్టండి అనే నినాదంతో అవగాహన కల్పించారు.

# సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 1:** జీలుగుమిల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకులలో రుణాలు పొంది మరణించిన వారిపై ఉన్న అప్పును రద్దుచేస్తూ దీర్ఘకాలిక బకాయిలు కలిగి ఉన్న రైతులకు ఓటీఎస్ విధానంలో చెల్లింపులు చేపట్టాలని రైతులు, అఖిలపక్షం నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల జీలుగుమిల్లి సొసైటీ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన రైతులు పై బహిరంగ ప్రకటన చేపట్టడంపై రైతులు రైతు సంఘాలు అఖిలపక్ష నాయకులు జిల్లా కలెక్టర్ కి, సహకార మంత్రి అచ్చం నాయుడుకు, స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు కు రైతులు అందరూ ఏకతాటిగా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొంటున్నారు. దీర్ఘకాలిక బకాయిలు వసూలు విషయంలో ఇప్పటివరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు ఒకే కుటుంబానికి చెందిన మరణించి న వ్యక్తులను బ్రతికున్న రైతులను అల్లరి పాలు చేసేందుకు సహకార సంఘం అధికారులు పై చర్య తీసుకొనుటకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయటానికి ఈ ఇరువురు అధికారులు ప్రయత్నం చేశారని తేటతెల్లమవుతుందని ప్రభుత్వం ఏ రైతుని ఇబ్బంది పెట్టొద్దని రాష్ట్రస్థాయిలో డీసీఓలకి, డిసిసిబి ఆదేశాలు జారీ చేసినట్లు రైతులు గుర్తు చేస్తున్నారు. కానీ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జీలుగుమిల్లి సొసైటీ అధికారుల అత్యుత్సాహం చర్యలపై నిరసన వ్యక్తం చేయాలని రైతులు పిలుపునిస్తున్నారు. రాష్ట్రంలోనే బ్యాంకులు ఓ టి ఎస్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో రైతులు రుణాలు చెల్లించి ప్రశాంతంగా ఉన్నారని, కానీ కోఆపరేటివ్ సొసైటీలో ఓటిఎస్ విధానం అమలు చేయకపోవడంతో తీసుకున్న రుణాలు అన్ని మొండిబకాయలగా మిగిలిపోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. రైతు చనిపోయిన వ్యక్తికి కుటుంబానికి మొండి బకాయిగా ఉన్న రైతు కుటుంబానికి రైట్ ఆఫ్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి జిల్లా కలెక్టర్ పరిధిలోకి డిసిఓ పరిధిలో నిర్ణయాలు తీసుకుంటే మంచిదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా రైతులను అల్లరి చేసేందుకు అత్యుత్సాహం చూపిన స్థానిక అధికారులు పై చర్య తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు .

# ఏలేశ్వరంలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వరుపుల రాజా మెమోరియల్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటించారు. మే 18 ఆదివారం సాయంత్రం 4గం. నుంచి మొదలుకానున్న వరపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనదలిచే క్రికెట్ టీములు నేరుగా లేదా ఫోన్ ద్వారా జె.పి:6303655589, ఫణి: 9542432403, దుర్గ: 9014391345 నంబర్లలో సంప్రదించవలసినదిగా నిర్వాహకులు తెలిపారు.

# సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదానం





**జగ్గంపేట, పెన్ పవర్, మే 16:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద కొలువై ఉన్న శ్రీ సోమాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏట వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మిడివరపు లలిత బాబులు తెలిపారు. ఈ ఆలయం వద్ద పౌర్ణమి సందర్భంగా ఇప్పటి వరకు 55 పౌర్ణమిలు దిగ్విజయం గా పూర్తి చేసాము. గత 7 సంవత్సరాల నుంచి ఈ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సింధూర్ విజయ యాత్రకు తరలి వెళ్లిన ప్రత్తిపాడు బిజెపి శ్రేణులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** ఉగ్రవాదులు పహల్గాంలో పర్యాటకులపై జరిపిన క్రూరమైన దాడి కి ప్రతిగా భారత్ ప్రభుత్వం చేపట్టిన సింధూర్ పేరుతో ఉగ్ర మూకలను తుద ముట్టించి విజయం సాధించిన నేపథ్యంలో కాకినాడ లో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. సింధూర విజయోత్సవానికి మద్దతుగా భారతదేశం అంతటా భారత ప్రధాని నరేంద్రమోడీ యుద్ధ నీతికి, త్రివిధ దళాల సైనికుల ధైర్య, సాహసాలకు తిరంగ్ యాత్ర జరపాలని బీజేపీ జాతీయ పార్టీ ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి,కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు సారధ్యం లో శుక్రవారం కాకినాడ టుటౌన్ సెంటర్ నుండి సింధూర విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలో ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల నుండి బిజెపి నాయకులు తరలి వెళ్లి సింధూర్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ (ప్రత్తిపాడు ఇంచార్జ్) మట్టా గంగరాజు , జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ బీజేపీ నాయకుడు పైలా సుభాష్ చంద్రబోస్, ఏలేశ్వరం మండల అధ్యక్షులు పైలా అయ్యప్ప , ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను , ప్రతిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం మండల బీజేపీ ఎస్ సి సెల్ నాయకులు థామస్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ లో మెడిసిన్ బుక్స్ పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 16:** శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ నందు తాళ్లపూడి మండల కెమిస్ట్రీ, డ్రగ్గిస్టులకు హెచ్, హెచ్1, ఎన్ఆర్ఎక్స్ మందుల వినియోగం గురించి ది ఈస్ట్ గోదావరి డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పిండి గణపతి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పిండి గణపతి మాట్లాడుతూ శ్రీనివాస స్మార్ట్ హాస్పిటల్ యాజమాన్యం డ్రగ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ని ప్రోత్సహించినందుకు అభినందించారు. శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం పెన్నాడ నరసింహమూర్తి మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే, ఆధునిక ఐసియు, ఆధునిక ఆపరేషన్ థియేటర్ వంటి హాస్పిటల్ యొక్క సదుపాయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బాబురావు, ట్రెజరర్ గిరధర్, శ్రీనివాస స్మార్ట్ హాస్పటల్ యాజమాన్యం, పెన్నాడ నరసింహమూర్తి, తాళ్లపూడి మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**ఆలమూరు, పెన్ పవర్,మే16:** మండలంలోని జొన్నాడ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మిత్రుడు గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) తన సొంత నిధులతో సుమారు 80 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవాలు సందర్భంగా వేసవికాలం చివర వరకు ఈ మజ్జిగ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ ప్యాకెట్లను కూలీలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబీ)ని అభినందించారు. ఈ కార్యక్రమంలో భావన శ్రీనివాస్, వీరి సందీప్, పట్టేం వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెలా మూడోవ శనివారం స్వచ్చంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం

**–జేసి ఎస్.చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 16:** వేసవి దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రతి రహదారి మార్గంలో, పల్లెల్లో, ప్రధాన కూడళ్లలో త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జేసి ఛాంబర్ లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామ మూర్తితో సమన్వయ శాఖల అధికారులతో, జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, ఇందు కోసం ప్రజలకి ఎక్కడికక్కడ చల్లని త్రాగునీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. శనివారం ముఖ్య కూడళ్లలో, సచివాలయాల పరిధిలో ఆయా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా షెడ్స్, త్రాగునీరు, మెడికల్ శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పశుపక్ష్యాదుల కోసం నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 202 పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వృద్ధులు, చిన్నారుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, అందులో భాగంగా ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు ఆదేశించారు.

వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని జేసి చిన్న రాముడు పేర్కొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు వద్ద అటువంటి సమయంలో ఉండకూడదని తెలిపారు. రెండు మూడు చోట్ల పిడుగులు పడిన సందర్భంలో మరణాలు సంభవించడం దురదృష్టకరమన్నారు. పిడుగులు పడిన సమయంలో చెట్ల వద్ద, కరెంట్ స్తంభాల వద్ద ఉండడం అత్యంత ప్రమాదకరమన్నారు. మే నెలలో జరుపుకుంటున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం, నీరు-మీరు ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మండల, గ్రామ ప్రధాన పంచాయతీలలో ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు.



# పిడుగుపాటుకు ఐదు మూగజీవాలు బలి

- 3 లక్షల రూపాయలు నష్టం





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి చెట్టు కింద ఉన్న ఐదు మూగజీవాలు పిడుగు పడడంతో బలయ్యాయని కే. ఎర్రగొండ సర్పంచ్ వెదుళ్ళ సత్తిబాబు తెలిపారు.

ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయని తెలిపారు. వర్షానికి మామిడి చెట్టు కింద చేరిన పశువుల పై పిడుగు పడటంతో అక్కడికక్కడే 5 పశువులుమరణించాయని అన్నారు. రేగడి పాలెం గ్రామానికి చెందిన వెదుళ్ళ చంద్రారెడ్డి వి రెండు, వెదుళ్ళ బుల్లబ్బాయి రెడ్డి ది ఒకటి, రాకోట వెంకటరెడ్డి ఒకటి, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఒకటి మరణించాయన్నారు. మరణించిన వాటిలో నాలుగు ఎడ్లు ఉన్నాయని వీటి విలువ సుమారుగా మూడు లక్షల రూపాయలు ఉంటుందని అన్నారు. అధికారులు స్పందించి పిడుగుపాటుకు మరణించిన పశువుల యజమానులకు నష్టపరిహారం ఇప్పించాలని సర్పంచ్ కోరుచున్నారు.

# మలేరియా నిర్మూలనకు శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలి





**వై రామవరం,పెన్ పవర్, మే 16:** మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి గ్రామంలో విధిగా శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీవో కే బాపన్న దొర పంచాయతీ సెక్రటరీ లను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఎర్రం రెడ్డిపాలెం, నువ్వు గండిపాలెం, పుట్టపల్లి గ్రామాలలో పర్యటించడం జరిగింది అని తెలిపారు. కే.ఎర్రగొండ,కోట పంచాయతీలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. సచివాలయం సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, సెలవు పై వెళ్లే టట్లు అయితే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, మలేరియా పై అవగాహన కల్పించాలన్నారు. కే ఎర్రగొండలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఇ మణికంఠ, మెడికల్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించిన డాక్టర్.అనిల్..





**అడ్డతీగల, పెన్ పవర్, మే 16:.** స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి. హెచ్. సి )నందు డెంగ్యూ పై అవగాహనా కార్యక్రమం కౌన్సిలర్ నారే. వాసు ఆధ్వర్యంలో జరిగింది..ఈ కార్యక్రమం లో ముఖ్యం గా డెంగ్యూ ఫీవర్ అనేది డెంగ్యూ వైరస్ వల్ల వచ్చే దోమల వల్ల కలిగే వ్యాధి. దీని వ్యాప్తి లక్షణాలు సాధారణంగా సంక్రమణ తరువాత మూడు నుండి పద్నాలుగు రోజులు తరువాత ప్రారంభం అవుతాయి అని జనరల్ మెడిసిన్ డాక్టర్. అనిల్ అన్నారు. అలాగే వీటి లక్షణాలు గురించి మెడికల్ ఆఫీసర్ సతీష్ మాట్లాడుతూ జ్వరం, తలనొప్పి, వాంతులు, కండరాలు, కీళ్ళ నొప్పులు, చర్మం మీద దదుర్లు ఉంటాయి అని, మరియు ఆరోగ్యం మెరుగు పడాలి అంటే రెండు నుంచి ఏడు రోజులు పడుతుంది అని డాక్టర్. సతీష్ అన్నారు . అనంతరం ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కొన్ని సూచనలు చేశారు, చుట్టూ పరిసరాలు, పారిశుద్యం, మరియు మురికి నీళ్లు,నిల్వనీరు లేకుండా చూసు కోవాలి అని కౌన్సిలర్ వాసు అన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ డాక్టర్స్ ప్రసన్న దేవి, అనూష, రచన మరియు ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణ్,విజయ, ఊహ, శాంతి, రామకృష్ణ,సునీత శానిటేషన్ వారు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.





**ఆలమూరు, పెన్ పవర్,మే16:**ఇంటి వద్ద నుండి అదృశ్యమైన వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెందాడు. ఈ ఘటన ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో గౌతమి గోదావరి నది చెంతన ఉన్న వ్యవసాయ పొలంలో శుక్రవారం వెలుగుచూసింది. ఏఎస్ఐ సూర్యచంద్ర తెలిపిన కథనం ప్రకారం రావులపాలెం గ్రామానికి చెందిన కుడిపూడి శ్రీను(39) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారన్నారు.తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించమన్నారు. దీనిపై అతని తండ్రి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలియజేశారు. పీసీ కానిస్టేబుల్ రాజు,హైవే పోలీస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ కోలుకోవాలని ముస్లింల ప్రార్థనలు



**మండపేట. పెన్ పవర్.మే 16 :**వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ తనయుడు రెడ్డి సందీప్ త్వరగా కోలుకోవాలని ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు జరిపారు. హైదారాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందీప్ త్వరగా కోలుకునే ఇంటికి చేరాలని ముస్లింలు అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ నేపథ్యంలో వైసిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రబ్బానీ, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా ల నేతృత్వం నాళం వారి వీధి లోని రెడ్డి రాధాకృష్ణ యింటికి చేరుకొని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వైసిపి మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ రబ్బానీ, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, వైసిపి మైనార్టీ విభాగం టౌన్ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్, వైసిపి నాయకులు సర్కార్, షేక్ ఇమామ్ సాహెబ్, సా హస్తే హుస్సేన్,సయ్యద్ ఖాదర్ ఆలీ (మైనర్ బాబు),అర్షాద్,ఆన్సర్ అలీ, ఖలీల్, విజయలక్ష్మి ఫైనాన్స్ అధినేతలు కర్రీ రమణ, కర్రీ చినబాబు, బుసాల శ్రీనివాస్, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అప్రమత్తత అవసరం.

కమిషనర్ టివి రంగారావు.



**మండపేట. పెన్ పవర్. మే 16:**డెంగ్యూ నివారణ కు పురపాలక సంఘం అవసరమైన చర్యలు తీసుకుంటుందని మండపేట పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. డెంగ్యూ పట్ల అప్రమత్తత అవసరం అని పేర్కొన్నారు.మున్సిపల్ కమీషనరు టి.వి. రంగారావు ఆదేశాల మేరకు మండపేట పురపాలక సంఘ పరిధిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో డెంగ్యూ వ్యాధి నివారణ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా పబ్లిక్ హెల్త్ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో కీటక జనిత వ్యాధుల నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డెంగ్యూ నివారణ కు పాటించవలసిన మూడు పద్ధతులు పరిశీలించడం శుభ్రం చేయడం మూత పెట్టడం ద్వారా డెంగ్యూను జయించడం జరుగుతుందనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళారు.ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట సత్యనారాయణ, వార్డు శానిటీషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు శాని టేషన్ వర్కర్లు పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చు





- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా
- కాకినాడ కలెక్టరేట్ లో ఆకస్మిక విపత్తుల పై మాక్ డ్రిల్ నిర్వహణ

**కాకినాడ. పెన్ పవర్ మే 16 :**ప్రకృతి వైపరిత్యాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గంద రగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, స్వీయ రక్షణకు టెక్నికల్ ను నేర్చుకోవచ్చున్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపకదళం, ఎస్ డి ఆర్ఎఫ్, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఇది వాస్తవ సంఘటనలో సమర్ధవంతమైన రక్షణ చర్యలకు దోహద పడుతుందన్నారు.మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చునని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపించిన సంబంధిత అధికారులుకాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్నిమాపక సేవలు, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన సిబ్బంది, విద్యుత్ శాఖ, తదితర బహుళ విభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో సంభవించిన అగ్ని ప్రమాదం ద్వారా ప్రజలను ఏ విధంగా రక్షించాలో కళ్లకు కట్టినట్లు అగ్నిమాపక సిబ్బంది ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షణ భద్రత కలిగివుండి ప్రమాద ప్రాంతం నుండి వ్యక్తులను రక్షించారు.సహాయక చర్యల్లో మెట్లు, నిచ్చెనలు ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రధమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా అగ్నిమాపక శాఖ ద్వారా ఫైరు సంభవించినప్పుడు తీసుకోవలసిన సూచనలను తెలియజేసి ప్రజలు ఏ విధంగా బయటపడాలో వారు సూచించారు. అగ్ని ప్రమాద పరిసరాల్లో చిక్కుకున్న వారిని నిచ్చెనల ద్వారా కిందకు తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ పై అంతస్థులో అగ్నిప్రమాదం సంభవించినట్లు క్రియేట్ చేసి మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్నా వారిని క్రిందికి తీసుకువచ్చి తక్షణం వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాలు ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమాలను అన్నింటిని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్వయంగా పర్యవేక్షించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవనంలో కొంత భాగం కూలి పోయినట్లు క్రియేట్ చేసి అందులో చిక్కుకున్న వారిని ఏ విధంగా కపాడా లో మాక్ డ్రిల్ ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. భవనం కూలిపోయిన తరువాత అందులో ఎంతమంది చిక్కుకున్నారో కొనుక్కునేందుకు కెమెరాలను వినియోగించి , అందులో చిక్కుకున్న వారిని శబ్దాల ద్వారా గ్రహించి వారిని రక్షించేందుకు గోడను కట్టర్ల ద్వారా కట్ చేసి దాని ద్వారా భవనంలోకి ప్రవేశించి అందులో ఉన్న వారిని స్ట్రెక్చర్ ద్వారా బయటకు తరలించి వారు అపస్మారక స్థితిలో ఉన్న వారిని సిపిఆర్ చేసి అంబులెన్స్ ద్వారా ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు ఎస్డిఆర్ఎఫ్ టీం ఏ విధంగా సేఫ్టీ దుస్తులు, సేఫ్టీ ఎక్విప్మెంట్ , సూచనలు తీసుకొని నియమ నిబంధనల ప్రకారం ఈ మాక్ డ్రిల్లు ఆశాంతం ఆకట్టుకునే విధంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె . వెంకట్రావు,3 వ బెటాలియన్
ఎస్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఎం. మోహన్ రావు , జిల్లా ఫైర్ ఆఫీసరు పివీఎస్ రాజేష్ , డి ఈ ఓ సి నోడల్ అధికారి, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఏఎస్డి సి డి. భారతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి డి. నాగార్జున , డిపిఓ రవికుమార్, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుండి ఎపి ఈ ఏ పి సెట్- 2025 ప్రవేశ పరీక్షలు

**కాకినాడ,పెన్ పవర్ మే 16 :**ఏపీ ఈ ఏపీ సెట్ – 2025 ప్రవేశ పరీక్షలు జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 27 వరకు నిర్వహించబడతాయి. ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మా వంటి కళాశాలల్లో ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు నిర్వహించబడతాయి. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం కాకినాడలోని జేఎన్టీయూ వైస్ ఛాంబర్లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అంతకుముందు, –ఎపి ఈ ఏ పి సెట్ 2025 కన్వీనర్ వివిసుబ్బారావు వివరాలను వెల్లడించారు.ఈ నెల 19, 20 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వ్యవసాయ, ఫార్మాస్యూటికల్ విద్యార్థులకు, 21 నుంచి 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా 145 కేంద్రాల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలోని హైదరాబాద్లో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 3 లక్షల 62 వేల 418 మందికి పైగా నమోదు చేసుకున్నారని, వీరిలో ఇంజనీరింగ్ కోసం 2 లక్షల 80 వేల 578 మంది, వ్యవసాయ, ఫార్మసీ రంగాలకు 81 వేల 814 మంది, రెండు పరీక్షలకు 912 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 12 నుంచి డౌన్లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచామని, హాల్ టికెట్ల వెనుక చిరునామాతో కూడిన క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా ఉంటుందని, హాజరయ్యే అభ్యర్థులు పెన్ను తప్ప మరేమీ లోపలికి తీసుకురావద్దని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రానికి గంటన్నర ముందుగానే పంపుతామని, నిమిషం తర్వాత కూడా లోపలికి అనుమతించబోమని సుబ్బారావు తెలిపారు. పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖల అధికారులకు ఇప్పటికే తగిన చర్యలు సూచించామని, దీనికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు. జెఎన్టియుకె ఈ పరీక్షలను నిర్వహించడం ఇది తొమ్మిదవసారి అని సుబ్బారావు అన్నారు. వ్యవసాయ ఫార్మసీలకు ఈ నెల 21న, ఇంజనీరింగ్ పరీక్షలకు 28న ప్రాథమిక కీ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. నకిలీ వెబ్సైట్లకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కన్వీనర్ సుబ్బారావు సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావద్దని, పరీక్షకు హాజరైన వారందరికీ వారి మెరిట్ ఆధారంగా ఆయా కళాశాలల్లో సీట్లు లభిస్తాయని జెఎన్టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కె ప్రసాద్ అన్నారు. పరీక్షకు ముందు రోజు రాత్రి ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా నిద్రపోవద్దని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల సంఖ్య పెరిగిందని, కాబట్టి విద్యార్థులందరికీ సీట్లు లభిస్తాయని విసి తెలిపారు.జూన్ నుంచి జె.ఎన్ టి యూ ఆధ్వర్యంలో ఓరియంటల్ కోర్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామని, ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులు ఏ కోర్సులు తీసుకోవాలో అవగాహన కల్పించడానికి వీటిని నిర్వహిస్తున్నామని వి.సి.ప్రసాద్ తెలిపారు.ఈ సమావేశంలో రెక్టార్ కె.వి.రమణ,ఓఎస్డీ బి. కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కర్మాగారములలో భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి-ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, మే 16:**గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో జిల్లా ఫ్యాక్టరీ విభాగం ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో ఉన్న పలు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో కొన్ని నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రమాదకర వ్యర్థాలు విడుదల చేసే పరిశ్రమలు నెల రోజులకు, మూడు నెలలకు, ఆరు నెలలకు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆయా పరిశ్రమలలో అలారింగ్, సెన్సార్ పరికరాలు ఖచ్చితంగా పనిచేసేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ప్రతి పరిశ్రమ ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తున్నారో లేదో తనిఖీ నిర్వహిస్తారని తెలిపారు. పరిశ్రముల వారు వినియోగిస్తున్న రసాయనాలు, వాటి యొక్క పరిమాణంలు, తీసుకోవలసి ఈ జాగ్రతలు, మాక్ డ్రిల్, కమిటీ సమావేశాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఫ్యాక్టరీ తనిఖీ అధికారి జి.స్వాతి, అగ్ని మాపక అధికారి పి.శ్రీనివాస్, ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్, భాగ్య నగర్ క్లోయిడ్, సగ్గొండ, విజన్ డ్రగ్స్, త్రివేణి తదితర కర్మాగారముల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటి తోటల పెంపకం లాభసాటి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 16:** ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పరిధిలో పాటల పెంపకం రైతులకు లాభసాటిగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ (డీపీఎం) జె. ఎలియాజర్ అన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా రింగ్స్ లో పెరటి తోట ను పెంచే విధానంపై శిక్షణను ఇచ్చేందుకు జిల్లా డిపిఎం శుక్రవారం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి శిక్షణ ను ఇచ్చారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో రింగులు ఏర్పాటు చేసుకొని ఇసుక, ఘనజీవామృతం, కోకో పిట్, బయోచార్, మట్టి ని ఉపయోగించి శాశ్వత పెరటి తోటను తయారు చేసుకునే విధానంపై రైతులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎలియాజర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన పోషకాలు గల ఆహారం లభిస్తుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే రింగ్స్ లో పెరటి తోటలు వేసుకుని నాణ్యమైన పోషకాలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలు తినడం వలన రోగాల బారిన పడకుండా మనిషి ఆరోగ్యంగా ఉండవచ్చునని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం చేకూరుతుందని అన్నారు. ఎన్ ఎఫ్ ఏ నాయుడు మాట్లాడుతూ ప్రతి మానవునికి ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ (యమ్ టి) మజ్జి నాగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ గణేష్ , యూనిట్ ఇంచార్జ్ బివివిసత్యనారాయణ, ఎం ఏసుబాబు, బూరమ్మ, వెంకటలక్ష్మి, రాజారత్నం, బాలయ్య, డి ఎం ఎం టి లు గౌరీ, కృష్ణ అర్జున, డిజిటల్ అసిస్టెంట్లు దేవి, చినబాబు, ఏపీ సీఎం ఎఫ్ మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆకతాయిలకు వినూతన శిక్ష..



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**మండపేట పట్టణంలో గురువారం రాత్రి మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్న పదిమంది ముద్దాయిలను ఎస్సై అరెస్టు చేసి శుక్రవారం ఆలమూరు సివిల్ కోర్టులో ప్రవేశపెట్టారు. వారందరికీ జడ్జి ఐ ప్రవీణ్ కుమార్ రూ.100 జరిమానాతో పాటు వారితో పరిసరాలను శు భ్రం చేయించాలని శిక్షను విధించారు. దానితో పోలీస్ సిబ్బంది సమక్షంలో స్థానిక ట్రెజరీ కార్యాలయాన్ని వారితో అధికారులు శుభ్రం చేయించారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం చేస్తాం.

ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట. పెన్ పవర్.మే 16 :**ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను సత్వరమే పరిష్కరం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తీసుకువచ్చారని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎమ్మెల్యే వేగుళ్ళ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీ విశ్వనాథం, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, రామచంద్రపురం డిస్ట్రిబ్యూటరీ కమిటి అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రంలో మజ్జిగ వితరణ..



**ఆలమూరు, పెన్ పవర్,మే16:**మండలంలోని జొన్నాడ గ్రామంలో జాతీయ రహదారి చెంతన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవికాల మజ్జిగ చలివేంద్రం బాటసారుల దాహార్తిని తీరుస్తుంది. గత పది సంవత్సరాల నుండి ఎంతోమంది దాతల సహకారంతో ఈ చలివేంద్రం కొనసాగుతుంది. అయితే శుక్రవారం గ్రామానికి చెందిన తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను) జన్మదినోత్సవం సందర్భంగా ఆయన మిత్రులు మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, వీరీ సందీప్ కలిసి ఒకరోజు మజ్జిగ వితరణ చేసి బాటసారలకు మజ్జిగ పంపిణీ చేశారు. రహదారిలో ప్రయాణించే సామాన్య ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), తమలంపూడి నాగ వెంకట సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తోట నవీన్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం.

-భారీగా హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు.





**కిర్లంపూడి, 10 పవర్ మే, 16 :** ప్రత్తిపాడు నుండి కిర్లంపూడి వచ్చే రహదారిలో జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్ ను పలువురు రాజకీయ ప్రముఖులు తరలివచ్చి శుక్రవారం ఎంతో అట్టహసంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చుట్ట ప్రక్కల గ్రామీణ ప్రాంత వినియోగదారులకు నూతనంగా నిర్మించిన వరుణ్ సూర్య ఏజెన్సీ (పెట్రోల్ బంక్) ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ, యనమల రామకృష్ణుడు,నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, వరుపుల సత్య ప్రభ,జ్యోతుల నవీన్ కుమార్, జనసేన జిల్లా అధ్యక్షులు, డి సి సి బి చైర్మన్, తుమ్మల బాబు,జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,ఎంపీపీ తోట రవి,జిల్లా నలుమూలల నుండి టిడిపి, జనసేన, వైసిపి నాయకులు తరలివచ్చి బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# జిల్లాలోని వాటర్ బాడీస్ ధ్వంసం నకు గురికాకుండా కాపాడాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా




**కాకినాడ.పెన్ పవర్ మే 16 :**జిల్లాలోని చెరువులు, కాలువలు, డ్రెయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ ఆక్రమణలకు,ధ్వంసానికి గురికాకుండా కాపాడాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో వాటర్ బాడీస్ సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటైన జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ తొలి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింగి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్రమణలు, దుర్వినియోగాల వల్ల జలవనరులు అంతరించి దుష్పరిణామాలకు దారితీయకుండా నివారించేందుకు రెవెన్యూ అధికారుల అధ్యక్షతన, మున్సిపల్, పంచాయితీ, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులు సభ్యులుగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఈ వాచ్ డాగ్ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా రికార్డులలో నమోదైన చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, డ్రైన్లు తదితర వాటర్ బాడీస్ వివరాలను పరిశీలించి, వీటిలో ఇప్పటికే గురైన వ్యవస్థలను గుర్తించాలని, అలాగే ఇకపై ఆక్రమలు జరుగకుండా నిరోధించాలని జాయింట్ కలెక్టర్ కమిటీ సభ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, పంచాయితీ, మున్సిపల్, కుడా యాజమాన్యంలో ఉన్న చెరువులకు కంచెలు ఏర్పాటు ద్వారా పరిరక్షించాలని సూచించారు. కాలువలు, చెరువుల గట్లను డంపింగ్ యార్డులుగా వాడకూడదన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లోని కాలువ గట్లపై కొబ్బరిబొండాలను, కూల్చిన భవన శిధిలాల డెబ్రిస్ ను డంప్ చేయడం వల్ల ప్రవాహాలు కుచించుకుపోతున్నాయని, కాలువలను ధ్వంసం చేస్తున్నా వారిపై కఠిన చర్యలు చేపట్లాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, పట్టనాల్లోని జనావాసాల మురుగునీరు కాలువలు, చెరువుల్లోనికి విడిపెట్టకుండా నిరోధించాలన్నారు. వాటర్ బాడీస్ ఆక్రమణలకు సంబందించిన కోర్టు వివాదాల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్, మండల స్థాయి వాచ్ డాగ్ కమిటీలను కూడా పునరుత్తేజపరచాలని వాటర్ బాడీల ఆక్రమణలకు గురైనపుడు ఈ కమిటీలు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి జిల్లాలోని వాటర్ బాడీల వివరాలు, వాటిలో జరిగిన ఆక్రమణలు, ఆక్రమణ విస్తీరణంలో ఉన్న పంటల సాగు, సివిల్ నిర్మాణాలు వివరాలు, కోర్టు వివాదాలు, ఇకపై ఆక్రమణలకు గురికాకుకండా చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలతో హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ సభ్య శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, మున్సిపల్ పరిపాలన ఆర్.డి. ఆర్.నాగనరశింహారావు, డిపిఓ వి.రవికుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రైనేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి చేయూత



**మండపేట. పెన్ పవర్. మే 16 :**వృద్ధాప్యానికి చేరుకొని పనిచేసే ఓపిక లేక ఇంటి వద్ద ఉంటూ తినడానికి తిండి లేక బాధపడుతున్న ఓ నిరుపేద కుటుంబానికి మనసున్న మారాజులు చేయూత అందించారు. మండలంలోని పాలతోడుపాకలలో నివాసముంటున్న ఆ కుటుంబానికి మారేడుబాకలో పరుపుల కంపెనీ నడుపుతున్న జిఎస్ ఇండస్ట్రీ అధినేత గుత్తుల గోవిందరాజు రూ 5 వేలతో నిత్యవసర సరుకులు అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్, పెద్దలు బొక్క రామకృష్ణ, దంగేటి వర ప్రసాద్, మూల ధనబాబు పాల్గొన్నారు.

## తాడిపూడిలో టీడీపీ నూతన గ్రామ కమిటీ ఏర్పాటు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 16:**
మండలంలోని తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి నామా శ్రీరాములు సమక్షంలో టీడీపీ నాయకులు నామా కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడకుండా సభ్యత్వం ఉన్నవారికి ఐదు లక్షల వరకు ప్రమాద భీమా ఇచ్చి ఆదుకునేలా పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ గొప్ప ఆలోచనతో నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమని తెలిపారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆంధ్ర షుగర్స్ జెఎండి పెండ్యాల అచ్చిబాబు అడుగు జాడలలో పార్టీని ముందుకు నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు సిద్ధన రాధాకృష్ణ, నామా సురేంద్ర కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల నిర్వహాకులకు సమావేశం ఏర్పాటు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 16:**
తాళ్లపూడి తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ భారతి, ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో బోట్స్ మెన్ సొసైటీ, ఓపెన్ ఇసుక ర్యాంపుల నిర్వహాకులకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాళ్ళపూడి మండలంలో ఇసుక ర్యాంపులు నిర్వహించే వారికి పలు అంశాలపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ భారతి, ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల నుండి రవాణా అయ్యే ఇసుక రోడ్ల మీద పడి వాహనాలు జారి పడిపోతున్నాయని అన్నారు. దీనివలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇసుక ర్యాంపుల నిర్వహకులు మనుషులను ఏర్పాటు చేసి ఇసుక పడిన చోట రోడ్లను శుభ్రం చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇసుక ర్యాంపుల వద్ద ఉన్న రోడ్ మీద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఇసుక ర్యాంపుల నిర్వహకులు ప్రమాదాల నివారణకు సహకరించాలాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ రామకృష్ణ, ఇసుక ర్యాంపుల నిర్వహకులు తదితరులు హాజరయ్యారు.

## దివ్యాంగుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించిన - కేఎన్ఆర్,టిఆర్ఆర్

**దివ్యాంగులకు ఉచితంగా వసతి ,భోజనం, నైపుణ్యంలో శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు**







**గాజువాక :పెన్ పవర్ ,మే 16 :**కల్చర్ ఫౌండేషన్ చైర్మన్ , బిజేపి గంగవరం మండలం అధ్యక్షుడు పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో పెదగంట్యాడ గొడ్డువానిపాలెంలో దివ్యాంగుల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , జనసేన నాయకుడు తిప్పల రమణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 మంది దివ్యాంగులకు ఉచితంగా 45 రోజుల పాటు కంప్యూటర్ కోర్సు,ఆఫీస్ స్టాఫ్ అసిస్టెంట్ వంటి వృత్తి విద్యలో ఉచితంగా వసతి ,భోజనం,శిక్షణ ఇచ్చి వారికి పలు సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తారని తెలిపారు.గాజువాకలో ఉన్న మూగ, చెవుటి,అంద వంటి దివ్యాంగ విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్చర్ ఫౌండేషన్ ద్వారా పేర్ల అప్పారావు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ములకలపల్లి ప్రకాష్ , జిలకర్ర రమణ ,భువనేశ్వరి , గిరి తదితరులు పాల్గొన్నారు.

## పీకే గూడెంలో పీఎం జన్ మాన్ గృహాలకు గ్రౌండింగ్ మేళా

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 16:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పీకే గూడెంలో పీఎం జన్ మన్ గృహాలకు సంబంధించి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపీటీసీ రిమల రాజేశ్వరి, టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పర్యవేక్షణలో గ్రౌండింగ్ మేళను నిర్వహించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు మాట్లాడుతూ గూడెం కొత్తవీధి మండలం మొత్తం నూతనంగా 1359 పీఎం జన్ మన్ గృహాలు మంజూరు అయ్యాయని అలాగే అధికారుల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం గ్రౌండింగ్ మేళ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. పీకే గూడెం గ్రామానికి 45 గృహాలు మంజూరు అయ్యాయని వాటికి సంబంధించి గ్రౌండింగ్ మేళ నిర్వహించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముక్కలి మహేష్,సురకత్తి నాగేశ్వరరావు,మొట్టడం వెంకటేష్,ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు, జేఏసీ నాయకులు రిమెల పాల్, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జోష్నా దేవి, గ్రామస్తులు జి.కామేశ్వరరావు,జి.లింగు, జి.సుబ్బారావు,వి.లక్ష్మణ్,పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామమ్మగూడెం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు





**టి.నర్సాపురం, పెన్ పవర్, మే 16:** టి.నర్సాపురం మండలం లోని ఎపిగుంట పంచాయతీ పరిధిలో గిరిజన గ్రామం రామమ్మగూడెం గ్రామాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు.నేరుగా ప్రధాన రహదారి నుండి రామమ్మగూడెం గ్రామానికి ఎమ్మెల్యే గ్రామస్థులతో కాలిబాటన వెళ్లారు. గ్రామ నాయకులు గ్రామస్తులు పూలతో స్వాగతం పలికి శా లువతో సత్కరించారు. అనంతరం రోడ్లులను పరిశీలించి, గృహాలు,మంచినీటి సమస్యలపై గ్రామస్థులు చెప్పిన ఫిర్యాదుల మేరకు ఇంకా వారి యొక్క గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా గ్రామా సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి త్వరితగతిన నివేదిక అందజేయాలని కోరారు. ప్రధాన రహదారి నుండి గ్రామనికి రోడ్డు వేయమని నేరుగా టెండర్లను పిలిచి రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి అక్కడ గిరిజనులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అంగన్వాడీ మరియు ప్రైమరీ స్కూల్ కూడా ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. నేరుగా గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై గ్రామస్థులు హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,జన సైనికులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు

- పరిశీలించండి,పరిశీలించండి,శుభ్రం చేయండి
- జాతీయ డెంగ్యు దినోత్సవంర్యాలీ నిర్వహణ.
- మూడు పద్ధతులను పాటించండి %-% డెంగ్యు ను ఓడించండి అనే నినాదంతో భారీ ర్యాలీ.
- ఇంటి చుట్టు ప్రక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నీల్వలుఉన్నాయేమో చూడండి
- అటువంటి నీటి నీల్వలుశుభ్రం చేయండి లేదా తొలగించండి.
- నీరు నిల్వ ఉండే తోట్టెలు , డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ,మే 16 :** జాతీయ డెంగ్యు దినోత్సవము సందర్భముగా జి.వి.యం.సి సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, డిస్ట్రిక్ట్ మలేరియా సిబ్బంది మరియు జోనల్ మలేరియా సిబ్బంది సంయుక్త ముగా కలసి భారి ర్యాలీ నిర్వహించడము జరిగినదని జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి పేర్కొన్నారు. సదరు ర్యాలీ ని రిజినల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్విస్ డాక్టర్. రాధా రాణి జెండా ఊపి ప్రారంభించారు. సదరు ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి కార్యాలయము నుండి ప్రారంభమై బుల్లయ్య కాలేజి పరిసర ప్రాంతాలలో నిర్వహించాడ మైనది. ప్రజలలో డెంగ్యు వ్యాధి గురించి అవగాహనా పెంపోదించడము. నివారణ చర్యలపై దృష్టి పెట్టడము ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గత పది సంవత్సరములా నుండి డెంగ్యు వ్యాధి తగ్గించడములో గణనీయ మైన ప్రగతి ని సాధించింది. రాష్ట్రములో 26 జిల్లాలలో ఐదు జిల్లాలు అనగా కర్నూలు, నంద్యాల , విశాఖప ట్నం, తిరుపతి, కాకినాడ జిల్లాలలో డెంగ్యు కేసులు నమోదు అవుచున్నాయన్నారు .

దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యు, చికున్ గున్యా, మెదడువాపు, జికా వంటి వ్యాధులు వ్యాప్తిచెందుతాయ.మన ఇల్లు మరియు పరిసారాలలో సాదారణముగా, ఏనాఫిలస్ , క్యూలేక్స్ , ఏడిస్ ,మాన్స నియా ,ఆర్మిజరిస్ దోమలు పెరుగుతాయి. డెంగ్యు అనేది వైరస్ జ్వరం ఇది ఏడిస్ దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుంది ఈ దోమ ముఖ్యముగా పగటి పూట కుడుతుంది. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరము , కంటి వెనుక నొప్పి , కండరాల నొప్పి , జుట్టు ఊడి పోవడము. చర్మలుపై ఎర్రటి మచ్చలు , డెంగ్యు జ్వర లక్షణాలన్నారు. దోమలు వ్యాప్తి అరికట్టు టకు తీసుకొను చర్యలు దోమ లాటు రక్షణ కొరకు తీసుకొను చర్యలు ప్రతి ఒక్కరు త ఇంటి పరిసారాలను పరిశుభ్రముగావుంచుకొని నీరు నిలువ లేకుండా చూసు కొని ,ఫ్రేడే డే డ్రై డే కార్యక్రమమును పాటించి దోమల ఉత్పత్తిని అరికట్టుటలో భాగస్వామ్యములు కావలనని ఈ ర్యాలీ ద్వారా తెలియ పరచడమైనది. ఈ ర్యాలీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ .పి.జగదీశ్వర రావు, జోనల్ మలేరియ ఆఫీసు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.ఎస్. ప్రసాద రావు, జిల్లా మలేరియా ఆఫీసర్ ఎం. తులసి, జిల్లా ఇమ్యునైజేషణ్ ఆఫీసర్ డాక్టర్ లూసి, ఉమన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సమత, పి.ఓ. ఎం.సి.డి. డాక్టర్ హారిక, డిస్ట్రిక్ట్ సర్వేలన్స్ ఆఫీసర్ జగదీష్ ప్రసాద్, డి.ఇ.ఎం.ఓ. బి. నాగేశ్వరరావు, డి.సి.ఎం.ఓ. ఉమావతి, బయాలజిస్ట్ డి. సాంబమూర్తి మొదలగు వారు పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారన్నారు.

# సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం

- శని, ఆది వారాలలో విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో.
- అరుదైన మామిడి పండ్ల మేళాకు తరలి రండి
- పాలెం నేచురల్స్ అశోక్, కార్యదర్శి, గోఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 16 :** సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం చేయమని గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాలాక్షి నగర్ లోని బివికె విద్యా సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం రాత్రి వరకు విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో మామి డి పండ్లు మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాలో పంచదార కలిశాలు, పందూరి మామి డి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్నరసా లు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు,దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరు తున్నామన్నారు .సమావేశంలో సంఘం నేతలు రుషి, నరేంద్ర, అశోక్ కుమార్,అప్పాజీ, సత్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# ఏడాదిలోగా డిగ్రీ కాలేజీ భవన నిర్మాణం

- గంటా చొరవతో సాకారమవుతున్న ఆనందపురం ప్రజల కోరిక



**బిమిలి, పెన్ పవర్, మే 16. :**ఆనందపురంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఏడాదిలోగా భవన నిర్మాణం పూర్తి చేయాలనే గడువుతో టెండరు ఖరారు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి) చీఫ్ ఇంజనీర్ ఆదే శాలు జారీ చేశారు. దీంతో డిగ్రీ చదువు కోసం పిల్లలను దూరప్రాంతాలకు పంపిస్తున్న ఆనం దపురం పరిసర ప్రాంత వాసుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ ఏర్పాటు విషయంలో భీమి లి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం తగరపువలస కేజీబీవీ స్కూల్ నడుస్తున్న డిగ్రీ కాలేజీ భవన సముదాయం కోసం పీఎం ఉషా పథకం కింద రూ.4.50 కోట్లు మంజూరయ్యాయి. అయితే అనువైన ప్రభుత్వ స్థలం దొరక్కపోవడంతో ఆ నిధులు మురిగిపో యే పరిస్థితి వచ్చింది. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీవాణి నిధుల వినియోగానికి గడువు మీరిపోతున్న విషయాన్ని గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకు రావడంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో మాట్లాడారు. ఆనందపురం హైస్కూల్ దగ్గర 5 ఎకరాల ప్రభు త్వ భూమి అందుబాటులో ఉన్న విషయాన్ని చెప్పారు. భూ కేటాయింపు అనంతరం విద్యా శాఖ ఉన్నతాధికారులతో పలు దఫాలు మాట్లా డారు. భవన నిర్మాణం వేగంగా జరగాలని ఎమ్మెల్యే గంటా ఒత్తిడి తేవడంతో కేవలం రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు మొదలుపెట్టే దశకు చేరాయి. మొదటి 4 నెలల్లో 30 శాతం, 8 నెలల్లో 70 శాతం, ఏడాదిలో వంద శాతం పనులు పూర్తి చేసి అప్పజెప్పాలని కాం ట్రాక్టర్ కు ఆ ఉత్తర్వుల్లో అధికారులు నిర్దేశిం చారు. హైస్కూల్, జూనియర్ కాలేజీ సమీ పంలోనే డిగ్రీ కాలేజీ కూడా ఏర్పాటు కానుండ డంతో ఒకే క్యాంపస్ లో అన్ని దశల విద్యాబో ధన అందుబాటులోకి రానుందని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మే 16 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తత అత్యవసరం



- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**కైలాసగిరి, పెన్ పవర్, మే 16 :** ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్క్వార్టర్స్, కైలాసగిరి మైదానంలో శుక్రవారం జరిగిన స్టాఫ్ పరేడ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మధరావు నేతృత్వంలో ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్పీకి వందనం అర్పించారు. అనంతరం పరేడ్‌ను సమీక్షించి, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్కార్ట్ విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది అత్యధిక అప్రమత్తతతో వ్యవహరించాలని హితవు పలికారు. నిందితులను కోర్టు నుండి జైలుకు, జైలు నుండి కోర్టుకు తరలించే సందర్భాలలో అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను పాటించాలని, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశమే లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితుల విషయంలో వారి నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను గుర్తుచేస్తూ, భవిష్యత్తులో అలాంటి తప్పులకు అవకాశం లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం సిబ్బంది సంక్షేమం పై దృష్టి సారించిన ఎస్పీ, వారి ఆరోగ్యం, ఉద్యోగ సంబంధిత అంశాలు, మరియు వ్యక్తిగత వినతులపై సానుకూలంగా స్పందించారు. వాటిని పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మరియు ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో ఏ.రామ్ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# దుక్కిటెద్దు కరెంట్ షాక్‌కు బలి - రైతు కన్నీటి పర్యవసానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలోని గోవాడ గ్రామంలో శు క్రవారం దుర్ఘటన చోటుచేసుకుంది. గుంట.బిస్సం అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు మేసుకుంటూ తిరుగుతుండగా, సాయంత్రం 5 గంటల సమయంలో గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్దకు చేరింది.అనుకోని విధంగా ఎద్దు ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.50,000 ఉంటుందని రైతు బిస్సం తెలిపారు. తమ కుటుంబానికి ఇది భారీ నష్టం అంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి నష్టాన్ని భర్తీ చేయాలని ఆయన కోరారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుని కలిసిన బెహరా భాస్కర రావు





**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబుని బెహరా భాస్కర రావు గురువారం భీమిలి నియోజకవర్గం, ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, సురేష్ ఊటపల్లి గోవిందు, బల్లంకి ప్రేమ్ కుమార్, షేక్ వల్లి, మనోహర్, నాగూర్, కింతలి విద్యాసాగర్, గంగరాజు, ఇ.వి.రమణ, గొడ్డు నాగరాజు, దుర్గేష్, రాపర్తి అప్పారావు, తెలుకుల రమేష్, ప్రకాష్, బెహరా సత్యనారాయణ, పొట్నూరి శంకర్రావు, అప్పారావు, బండి శ్రీను, అట్టా శంకర్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, మే 16 :** శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి





**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జీవీఎంసీ 90%ఝు% వార్డు, విమాననగర్ వాసుల మరియు అసోసియేషన్ వారి విన్నపం మేరకు 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబుకి దృష్టికి తీసుకువెళ్లి, గతంలో కట్టిన సామాజిక భవనంపై అదనపు భవనం సమస్యను పరిష్కరించే విధంగా కార్పొరేటర్ స్పందించారు. ఎమ్మెల్యే గణబాబు సూచన మేరకు రూ.41.50 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నేడు స్లాబ్ నిర్మాణం జరుగుతున్న పనిని దగ్గర ఉండి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏ.ఈ.వెంకట లక్ష్మీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సోమేశ్, విమాన నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ చౌదరి, పోతల సతీష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుని కలిసిన బెహరా భాస్కర రావు




**ఎన్ఏడి, పెన్ పవర్, మే 16 :** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబుని బెహరా భాస్కర రావు గురువారం భీమిలి నియోజకవర్గం, ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, గొంతిన నాగరాజు, సురేష్ ఊటపల్లి గోవిందు, బల్లంకి ప్రేమ్ కుమార్, షేక్ వల్లి, మనోహర్, నాగూర్, కింతలి విద్యాసాగర్, గంగరాజు, ఇ.వి.రమణ, గొడ్డు నాగరాజు, దుర్గేష్, రాపర్తి అప్పారావు, తెలుకుల రమేష్, ప్రకాష్, బెహరా సత్యనారాయణ, పొట్నూరి శంకర్రావు, అప్పారావు, బండి శ్రీను, అట్టా శంకర్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర రహదారికి మోక్షం ఎప్పుడు


- ఆర్‌వీ నగర్ నుంచి పాలగడ్డ రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు మడపల సోమేశ్ కుమార్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 16:**అంతర్‌రాష్ట్ర రహదారిగా గుర్తించబడ్డా, ఇప్పటివరకు నిర్మాణం పూర్తికాని రహదారి ఇది. సీలేరు, దుప్పులవాడ, దారకొండ, అమ్మవారి దారకొండ, గాలికొండ పంచాయితీల పరిధిలోని ఆదివాసీ ప్రజలు ఈ రహదారిపై నిత్యం ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, అధికారులు మారినా... ఈ రహదారి నిర్మాణానికి మోక్షం కలగలేదు.మండల కేంద్రానికి వెళ్లేందుకు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరేందుకు ప్రజలు ఈ రహదారిపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అయితే, రహదారి దుస్థితి వల్ల నిత్యం అనేక అవస్థలు ఎదురవుతున్నాయి."మాకు హైవేలు అవసరం లేదు %-% కనీసం ప్రయాణానికి అనువైన సింగిల్ రోడ్డు అయినా కావాలి" అంటూ మన్యపుత్ర యువజన సంఘ అధ్యక్షుడు మరియు రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు ఆదివాసీ ఓట్లకే విలువ ఇస్తాయేమో గానీ, ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు."ఇది అలుసు కాదు, నిర్లక్ష్యం" అని మండిపడ్డారు.ఈ ప్రాంతంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పెసా గ్రామ కమిటీలు కలిసి ఒక తీర్మానం చేసి, ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంత అధికారి అయిన గవర్నర్‌కు అందజేయాలని, అలాగే రహదారి నిర్మాణానికి ఒత్తిడి తెచ్చేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి వెంటనే స్పందించి ఆర్‌వీ నగర్ నుంచి పాలగడ్డ వరకు రహదారి నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇది అభివృద్ధి కోసం చేసే పోరాటం అని పేర్కొంటూ, "ఈరోజే మేలుకొని ఉద్యమం చేయకపోతే రేపటి భవిష్యత్తు మాకు లేకపోవచ్చు," అంటూ ప్రజలకు హెచ్చరికలు చేశారు సోమేశ్ కుమార్.



# యాభైయేళ్లు పూర్తి చేసుకున్న జీవనజ్యోతి సినిమా



**గోపాలపట్నం, పెన్ పవర్, మే 16 :** నటభూషణ శోభన్ బాబు, వాణిశ్రీ జంటగా కె.విశ్వనాథ్ దర్శకత్వంలో 1975 మే 16న విడుదలైన "జీవనజ్యోతి" సెంటిమెంట్ ఉత్తమ కుటుంబ కథా చిత్రంగా బాక్స్ ఆఫీస్ మారు మోగి సూపర్ హిట్ అయింది. అంతేకాకుండా సిల్వర్ జూబ్లీతో ఆ ఏడాది అత్యధిక వసూలు సాధించిన అరుదైన చిత్రంగా చరిత్రకి ఎక్కింది. జీవనజ్యోతి చిత్రం విడుదలై యాభైయేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం శోభన్ బాబు సేవా సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నం దరి పద్మనాభనగర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు ప్రసంగిస్తూ జీవనజ్యోతి చిత్రం ఒక అద్భుత కళాఖండమని, తెలుగు ప్రజలు ఎన్నటికీ ఎప్పటికీ మరిచిపోలేని ఉత్తమ కుటుంబ కథ చిత్రం జీవనజ్యోతని అన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొంది, అఖండ విజయం సాధించిందని, ఈ చిత్రంలో శోభన్ బాబు నటనకు మెచ్చి ఏడు ప్రముఖ సంస్థలు ఉత్తమ నటుడు అవార్డుకి ఎంపిక చేశాయన్నారు. జీవనజ్యోతి విడుదలయ్యేనాటికి అంటే 1975 నాటికి తెలుగు నాట ఎన్నో నవలలు సినిమాలగా రూపొందించటం విస్తృతంగా జరుగుతుంది. మధ్యతరగతి వారి జీవనాన్ని ప్రతిబింబిస్తూ ఎందరో రచయితలు పత్రికలలో అవి నవలలగా, సినిమాలగా రూపొందుతూ ప్రజాధరణ పొందటం జరుగుతుంది. అలాగే జీవనజ్యోతి చిత్రానికి కూడా కే. రామలక్ష్మి రాసిన "ఆడది" నవల ఆధారం జీవనజ్యోతి చిత్రం నిర్మించారు . ఈ చిత్రంలో లక్ష్మీ, శోభ పాత్రలో వాణిశ్రీ అపూర్వమైన నటనను ప్రదర్శించి, మహానటి సావిత్రి వారసురాలు అనిపించుకున్నారు. అంతేకాదు కన్యగా, ఇల్లాలుగా, తల్లిగా స్త్రీ జీవితంలోని వివిధ దశలను ఏక కాలంలో మన కళ్ళ ముందు ఆవిష్కరించారు వాణిశ్రీ అని అన్నారు.

కంపర అప్పారావు ప్రసంగిస్తూ ఈ చిత్రం చక్కని సెంటి మెంట్ తో రూపొందించారు దర్శకులు కే విశ్వనాథ్. చిత్రంలో ప్రతి పాత్ర అత్యంత అద్భుత నటనతో ప్రేక్షకులను మెప్పించారు. ముఖ్యంగా శోభన్ బాబు హాస్పిటల్లో కొన్ని సంవత్సరాలు పాటు పేషంట్ గా ఉన్న భార్యను కాపాడుకొను చేసే ప్రయత్నం నాటి యువతకు, మహిళలు మెచ్చే నటనతో అత్యద్భుతంగా ఈ చిత్రంలో నటించారు. అలాగే వాణిశ్రీ నటన మహిళా ప్రేక్షకులను కంటనీరు పెట్టించింది బాబు సెంటి మెంట్ తో తల్లి కూతుర్లుగా రెండు పాత్రలు వాణిశ్రీ అద్భుతంగా నటించి నాటి హిట్ ఫెయిర్ జంటగా శోభన్ బాబు వాణిశ్రీలకు శిఖరాగ్రస్థాయికి వెళ్లిన చిత్రం జీవనజ్యోతి. ఇక సంగీత సాహిత్య పరంగా ఈ చిత్రం లో చిరకాలం గుర్తుండిపోయే పాటలు, సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతే కాకుండా కోనసీమ అందాలు ఈ చిత్రానికి హైలైట్ గా నిలుస్తాయి. ఇలా ఎన్నో ప్రత్యేకతలు ఈ చిత్రంలో ఉన్నాయి అన్నారు . ప్రధాన కంచి పాటి నాగరాజు ప్రసంగిస్తూ శోభన్ బాబు, కే.విశ్వనాథ్ కాంబినేషన్లో 9 సినిమాలు రాగా తెలుగు చలనచిత్ర చరిత్రలో రెండు కోట్లు వసూలు చేసిన 1975లో తొలి ఇండస్ట్రీ హిట్ జీవనజ్యోతి. వీరి కాంబినేషన్లో 1971 చెల్లెలు కాపురం, 1972 కాలం మారింది, 1973 శారదా చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణ నంది అవార్డులు పొంది హ్యాట్రిక్ విజయాలు అందుకున్నాయి. ఈ ఘనత ఒక్క శోభన్ బాబుకి దక్కుతుంది. అలాగే 1975లో మరల జీవనజ్యోతి చిత్రానికి స్వర్ణ నంది అవార్డు అందుకొని, అరుదైన రికార్డును సృష్టించారని అన్నారు. కంపర కనకరాజు ప్రసంగిస్తూ ఈ చిత్రంలో శోభన్ బాబు నటనకు గాను ప్రభుత్వం స్వర్ణ నందితో పాటు ఏడు ప్రముఖ సంస్థలు ఆంధ్రప్రదేశ్ సినీగోయర్స్ అసోసియేషన్ నుండి ఫిలింఫేర్ దాకా ఆ ఏడాది ఉత్తమ నటుడు అవార్డుకి ఎంపిక చేశాయి. ఫిలింఫేర్, ఆంధ్రప్రదేశ్ సినీ గోయర్స్ అసోసియేషన్, ఆంధ్ర ఫిలిం ఫ్యాన్స్, గుంటూరు ఫిలిం ఫాన్స్, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, సిని హెరాల్డ్, కళాసాగర్, తెలుగు ఫిలిం సంస్థలు శోభన్ బాబుకి ఉత్తమ నటుడి అవార్డులు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం 1975లో ఉత్తమ చిత్రంగా "జీవనజ్యోతి"కి స్వర్ణ నందిని బహుకరించింది చిత్రం సిల్వర్ జూబ్లీ వేడుకలు చేసుకుంది. 1975వ సంవత్సరం ఒకే ఏడాదిలో 8 పురస్కారాలు అందుకున్న ఘనత శోభన్ బాబుది. ఇలా అవార్డులు రావడం ఇదే ప్రథమం కావడంతో సౌత్ ఫిలిం ఇండస్ట్రీ సూపర్ స్టార్స్ కన్నడ రాజ్ కుమార్, శివాజీ గణేషన్, ప్రేమ నజీర్ వివిధ పత్రికల ద్వారా శోభన్ బాబుకు అభినందనలు తెలియజేశారని అన్నారు. అనంతరం జీవనజ్యోతి చిత్రం 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ చిత్రంలోని చిత్రాలతో కూడిన బుక్ లెట్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# రైతుల ఆదాయాభివృద్ది పెంచేందుకు కృషి చేయాలి






**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 16 :** ప్రణాళికా బద్ధంగా పనిచేసి పాడి రైతుల ఆదాయ వృద్ధి రేటు పెంచాలన్న లక్ష్యంతో కృషి చేయాలని జిల్లా కలక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక ఉద్యాన వన కళాశాలలో వ్యవసాయ అనుబంధ రంగాల కన్వర్జెన్స్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగ రైతుల ఆదాయం రెట్టింపు చేసి జీవన ప్రమాణాలను వృద్ధి చేసి తద్వారా రాష్ట్ర జి డి పీ, జి ఎస్ డిటి స్థాయి 15 నుంచి 20 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంతో పనిచేయాలని అన్నారు. అందుకు ప్రణాళికా బద్ధంగా పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తులు పెంచడం, కోళ్లు, ఆవులు, జీవాల పెంపకం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. పాల ఉత్పత్తి పెరగడానికి ట్రిపుల్ ఎస్ ( లింగ నిర్ధారణ సెమెన్) సరఫరా చేసి ఆడ జాతి దూడలు వృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. పాడి రైతులకు పశువుల పెంపకం నిర్వహణ ఖర్చులు భారమైనందున జాతీయ ఉపాధి హామీ పథకం కింద బహువార్షిక పశు గ్రాసాలను సాగు చేయడం, 50 శాతం రాయితీపై సమీకృత దాణా , టీ ఎం ఆర్, చాప్ కట్టర్లు, పాలు పిండే యంత్రాలు అందజేయడం వంటి అవకాశాలను పాడి రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పాడి పశువులు మహిళా సంఘాల ద్వారా పంపిణీకి ఆసక్తి ఉన్న లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని వెటనరీ అసిస్టెంట్లను ఆదేశించారు. మహిళా పాల సొసైటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మాంసం అభివృద్ధికి స్త్రీ నిధి నుంచి గొర్రెలు, మేకలు పెంపకం, నట్టల నివారణ( డీ వార్మింగ్) మందులు వేయడం, మాచెర్ల, నెల్లూరు విత్తన పొట్టేళ్లు సరఫరా పై దృష్టి పెట్టాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా పెరటి కోళ్లు పంపిణీ చేయాలన్నారు. మండలంలోని నిర్దేశించిన లక్ష్యాల మేరకు పశుగ్రాసం సాగు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అభ్యుదయ రైతులతో పాడి రైతులకు మెళుకువలు అందించాలని అన్నారు. నెయ్యి, కోవా, పన్నీరు వంటి పాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించి వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని తద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని చెప్పారు. జిల్లాలో మినీ గోకులాలను 375 వరకు మంజూరు చేశామని ఇంకా 1500 వరకు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యకర సమాజానికి ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని అందుకు అవసరమైన గుడ్లు, చేపలు వినియోగం పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రతీ పాడి రైతుకు గరిష్ట లాభాలు సాధించేలా వెటర్నరీ సర్జన్లు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్.మన్మథ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, డి ఆర్ డి ఏ పి డి సుధా రాణి, జిల్లా ఉద్యాన వన అధికారి శ్యామల, ఉప సంచాలకులు డా, పి.రామ్మోహన్, అసిస్టెంట్ డీన్ ఆర్.రాజేశ్వరి, ఈ ఓ,డి ఎల్ డి ఏ డా,రాధా కృష్ణ, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా,దీనా కుమార్, డా, మాణిక్య రావు, డా,సన్యాసి రావు, డా,బి.శ్రీనివాస రావు, వెటనరీ అసిస్టెంట్లు, సర్జన్లు, పేరా సిబ్బంది, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ.

**చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంక.**

**చింతపల్లి పెన్ పవర్ మే 16:-** జాతీయ డెంగ్యూదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని ఆర్‌వీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కే సౌమ్య ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఇంద్ర ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంటి పరిసరాల పరిశుభ్రతకే డెంగ్యూ నియంత్రణకు కీలక పాత్ర ఉందని తెలిపారు. నీటి గుంతల్లో నిలువనీరు ఉండటం వల్ల దోమలు ఏర్పడి డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యశాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలనీ, జ్వరం లక్షణాలు కనిపించగానే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. రవీంద్రనాథ్ చౌదరి, ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారులు బి లావణ్య, ఎంపీహెచ్ఈఓ జాన్సన్, ఎంపీహెచ్ఎస్ శాంతామణి, ఏఎన్ఎంలు లక్ష్మమ్మ, పెంటా కుమారి, కోపూరు విజయలక్ష్మి, దిబ్బ వెంకట రమణమ్మ, వరలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు సత్యారావు, లక్ష్మణరావు, ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ అనిల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ పంపిణీ

- జోన్ -4 లో చలివేంద్రం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ,మే 16:** విశాఖ నగరంలో మండుటెండలు విపరీతంగా ఉన్నందున వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఉండేందుకు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అన్ని జోన్లలో ప్రజల కొరకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ఈ వేసవి తపానికి నగర్ ప్రజల గురికాకుండా జీవీఎంసీ పలు పర్యావరణహిత పరమైన చర్యలను చేపడుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జోన్ -4 లో గల జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమీపంలో పర్యావరణహిత చలివేంద్రాన్ని ప్రారంభించారు.ప్రారంభించిన చలివేంద్రానికి వచ్చిన ప్రజలకు చల్లని తాగునీటిని స్వయంగా మేయర్ అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవిలో మండుటెండలకు భూ మి వేడెక్కి నగర ప్రజలను ఒకరివెక్కిరి చేస్తుం దన్నారు. ఇప్పటికే జీవీఎంసీ అన్ని జోన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసిందని ,జీవీఎంసీ తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని, నగర ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా ఇటువంటి చలివేంద్రాలని మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగు నీటిని అందించాలని మేయర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నేపథ్యంలో విశాఖ నగరంలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసే పథంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచుతూ, ప్రతి భవనంపై పచ్చదనాన్ని పెంపొందిస్తూ ఈ నగర చల్లని వాతావరణానికి ,పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, తద్వారా వేసవి తాపానికి నగర ప్రజలు గురికాకుండా ఆరోగ్యంగా జీవించగలరని విశాఖ నగర మేయర్ గా ఈ నగర అభివృద్ధికి సహ కరించాలని కోరుతున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు జీవీఎంసీ ప్రధాన వైద్యా ధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ , ఆఫీస్ ఇంచార్జ్ సహాయక ఇంజనీర్ ఆనంద్ తదితరు లు పాల్గొన్నారు.

# బూట్లు కొనివ్వలేని పాకిస్తాన్ ఆర్మీ




**హైదరాబాద్ పెన్ పవర్:** దుర్భేద్యమైన ఆయుధ సంపత్తి ఉన్న భారత్‌ను చూసి.. సైన్యానికి కనీసం బూట్లు కొనివ్వలేని పాక్ వాతలు పెట్టుకోవడం హాస్యాస్పదంగా మారింది. భారత్ ప్రధానిని.. పాక్ ప్రధాని కాపీ కొట్టిన విధానం కామెడీగా తాయారైంది. పాక్ పైరసీ వ్యవహారం మరోమారు ప్రపంచదేశాలకు తెలిసిపోయింది..!ప్రపంచదేశాలు సైతం భారత్‌ను టచ్ చేయాలంటే వణికిపోయేలా మోదీ చూట్టూ అలంకరణలా మిగ్-29 యుద్ధవిమానాలతో పాటు శత్రువుల మిసైళ్లను క్షణాల్లోనే గాల్లో ధ్వంసం చేసే %ూ%-400. ఇక మోదీ ఆరేంజ్ సీన్లు, స్పీచ్‌లు చూసి నిద్రపట్టని పాకిస్తాన్ ప్రధానమంత్రి.. పైరసీ కాపీలా మారిపోయారు. మోదీ సైనికులను కలిసి ఉత్సాహాన్ని నింపినట్లే.. ఈయన కూడా పాక్ సైన్యాన్ని కలిశారు. అదంపూర్‌లో మోదీ ఏం చేశారో.. షహబాజ్ షరీఫ్ అదే రిపీట్ చేయబోయి కాపీ మాస్టర్‌లా తయారయ్యారు.ఎయిర్‌బేస్‌లో మోదీ ల్యాండైతే%ౌ% షరీఫ్ మాత్రం చూట్టూ ఎడారిలా ఉన్న ప్రాంతంలో హడావుడి చేశారు. ఓవైపు మిగ్-29, మరోవైపు %ూ%-400తో మోదీ కనిపిస్తే.. పాక్ ప్రధాని మాత్రం కూలిపోయిన శకలాలు, పిల్లల ఎగ్జిబిషన్‌కి పెట్టిన డమ్మీ ఆయుధాల్లాంటి వాటితో ఓవరాక్షన్ చేశారు. మోదీ సైనికుల్లో ఒకడిలా కలిపోయిన షేక్ హ్యాండిస్తే, షరీఫ్ సైతం ఈ సీన్‌ని కూడా కాపీ కొట్టి కామెడీ పండించారు. సెల్యూట్ సైనికా%ౌ% మీ సేవలను దేశం ఎన్నటికీ మరవదికా.. అంటూ మోదీ అదిరిపోయే స్పీచ్ ఇచ్చారు. వందేమాతరం, వందేమాతరం అంటూ సైనికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఇక్కడ షరీఫ్ సైతం ఏదో మాట్లాడుతూ%ౌ% పాక్ సైన్యంతో నినాదాలు చేయించడం హాస్యాస్పదంగా మారింది.మొత్తంగా.. పైన చెప్పుకున్నట్లు పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా తయారైంది పాక్ ప్రధాని పరిస్థితి. భారత్ జోలికొస్తే ఊచకోతే.. ఇక బోర్డర్‌లో ఉన్న సామాన్యుడిని సైతం టచ్ చేయలేరంటూ ప్రపంచదేశాలకు తెలిసేలా మోదీ వ్యహరిస్తే.. సిల్లీగా ఆయనను కాపీ కొట్టి అట్టర్ ఫ్లాఫ్ అయ్యారు పాక్ ప్రధాని. మోదీ టూర్‌లో దేశభక్తి ఉట్టిపడితే.. షరీఫ్ పర్యటనలో మాత్రం ఏం లేకపోయినా హడావుడి చేసినట్లుగా కనిపించింది. టచ్ చేసి చూడు అనేలా మోదీ బ్యాక్‌గ్రౌండ్‌లో మిస్సైల్స్ ఉంటే.. పాక్ ప్రధాని ఆకులు చుట్టిన ఫిరంగి ముందు హల్‌చల్ చేయడం కామెడీగా తయారైంది. ఓవరాల్‌గా ప్రపంచదేశాల ముందు పాక్ మరోసారి నవ్వులపాలైంది.

# తమిళనాడు జీడీపీ అంత లేదు.. పాకిస్తాన్ జీడీపీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇవన్నీ కూడా దాయాది దేశానికి అచ్చంగా సరిపోతాయి. ఎందుకంటే అక్కడ రోడ్లు లేవు. జనాలకు సురక్షితమైన నీరు అందదు. మూడు పూటల భోజనం దొరకదు. ఇవన్నీ జరగాలంటే ఏదో ఒక దేశం అప్పు ఇవ్వాలి. నమ్మి అక్కడ పెట్టుబడి పెట్టాలి. అవన్నీ జరగాలంటే ముందు అక్కడ ఉగ్రవాదం లేకుండా పోవాలి. అక్కడ ఉగ్రవాదం పోయే పరిస్థితి లేదు. ఉగ్రవాదులు ఆదేశాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదు. పొరపాటున అక్కడ ప్రభుత్వం ఆర్మీకి వ్యతిరేకంగా ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఇక అంతే సంగతులు. ఆ దేశ అధ్యక్షుడు జైలుకు వెళ్తాడు. కర్మ బాగా లేకపోతే కాటికి వెళ్తాడు. ఇక ప్రధానమంత్రి .. మంత్రులు కూడా అదే సత్కారాన్ని పొందుతుంటారు. గతంలో జరిగిన పరిణామాలు ఉగ్రవాద దేశ ఆర్మీ ఎంత దారుణంగా ఉంటుందో నిరూపించాయి. ప్రస్తుత పరిణామాలు కూడా దానినే నిరూపిస్తున్నాయి. అయినప్పటికీ ఆ దేశం మారదు. మారే అవకాశం లేదు. ఒకవేళ మారినప్పటికీ అక్కడి ఉగ్రవాదులు మత చాందసవాదంతో ఆ దేశాన్ని ప్రపంచ పటంలోనే లేకుండా చేస్తారు.ప్రత్యర్థి దేశంతో యుద్ధం చేయాలంటే సత్తా ఉండాలి. అన్నింటికీ మించి ఆర్థికంగా బలం ఉండాలి. ఆయుధ సామాగ్రి దండిగా ఉండాలి. ఇవన్నీ జరగాలంటే ఆదేశంలో పరిపాలన సక్రమంగా సాగుతూ ఉండాలి. పాకిస్తాన్ ఆ విషయాన్ని ఎప్పుడో మర్చిపోయింది. ఉగ్రవాదానికి భూతల స్వర్గం లాగా మారిపోయింది.. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తూ నరకం చూపిస్తోంది. పోనీ వాటిని సక్రమంగా ఖర్చు చేస్తోందా? అంటే లేదు. అక్కడ వసూలు చేసిన పన్నులు మొత్తం ఆర్మీ చేతిలోకి వెళ్తాయి. అవి కాస్త ఉగ్రవాదులకు చేరిపోతాయి. అంతిమంగా పన్నులు చెల్లించిన ప్రజలు మొత్తం సౌకర్యాలు లేక.. నరకం చూస్తారు. వాస్తవానికి పాకిస్తాన్ ఆదాయం ఇటీవల కాలంలో మరింత దారుణంగా పడిపోయింది. ఆ దేశ జిడిపి 397.5 బిలియన్ డాలర్లు మాత్రమే. ఇది మనదేశంలో తమిళనాడు రాష్ట్రానికంటే తక్కువ.. తమిళనాడు రాష్ట్రం జిడిపి 419.5 బిలియన్ డాలర్లు. మనదేశంలో ఒక రాష్ట్రం స్థాయిలో కూడా జిడిపి నమోదు చేయాలని పాకిస్తాన్.. మనకు యుద్ధం చేస్తానంటూ మేకపోతు గాంభీర్యం పలుకుతోంది. చైనా ఇచ్చే చిల్లర పైసల కోసం.. ఇతర దేశాలు ఇచ్చే అప్పు కోసం ఎదురుచూస్తూ కాలం గడుపుతోంది..పోనీ తెచ్చిన అప్పును సక్రమ మార్గంలో ఖర్చు చేస్తోందా అంటే.. అది కూడా లేదు. మొత్తంగా చూస్తే ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాద దేశంగా పేరు.. పర్యాటకులు రావడానికి ఇష్టపడని తీరు.. చివరికి సొంత దేశ పార్లమెంట్ సభ్యులే ఛీ కొడుతున్న విధానం.. ఇదీ ఉగ్రవాద దేశ అసలు ముఖచిత్రం.. ఇది మారుతుందా.. మారే అవకాశం ఉందా.. ఈ ప్రశ్నలకు మారదు.. మారే అవకాశం లేదు అనే సమాధానాలు మాత్రమే వస్తాయి.

# అకాల వర్షాలతో రైతులు ఆగమాగం

**సంగారెడ్డి: పెన్ పవర్:** వేసవిలో అకాల వర్షాలు అన్నదాతను ఆగం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తి కాక పోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి.

సంగారెడ్డి జిల్లా అందోల్ లో ఎడ తెరిపి లేకుండా కురిసిన భారీ వర్షా నికి ఐకెపి సెంటర్,లలో ఆరబెట్టిన వరి ధాన్యం వరద నీటిలో కొట్టుకు పోయింది.ఐకెపి అధికారుల నిర్ల క్ష్యం సకాలంలో వడ్లు తూకం వేసి కొనుగోలు చేస్తే రైతులకు టార్పరిన్ కవర్లు అందజేసి ఉంటే ధాన్యం తడిసేది కాదని రైతులు ఆందోళన చెందుతున్నారు.జోగిపేట వ్యవసా య మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టిన వడ్లు పూర్తిగా వర్షానికి తడిసి కాలువల్లో వడ్లు కొట్టుకుపో యాయి.చింతకుంట రోళ్ళపాడ్ డాకూర్ ఇలా పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి వరి ధన్యం పూర్తిగా తడిసిపోయింది.ప్ర భుత్వం తడిసిన ధాన్యాన్ని కొను గోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అన్నవరం సత్య దేవుని సన్నిధిలో అపచారం

## డస్ట్ బిన్ లో మద్యం సీసాలు ప్రత్యక్షం

**అన్నవరం: పెన్ పవర్:** అన్నవరం దేవస్థానంలో అపచారం జరిగింది. సత్యదేవుని సన్నిధిలో ఉన్న డస్ట్ బిన్ లలో ఖాళీ మద్యం సీసాలు( బీరుసీసాలు)కనిపించాయి. కొండ పైన ఇఓ కార్యాలయం ఎదుట వున్న, ఇఓ, చైర్మన్, కార్ పార్కింగ్ వద్ద ఈ అపచారం చోటు చేసుకుంది. అన్నవరం దేవస్థానం లో భద్రతాసిబ్బంది లోపమో?? అధికార్లు నిర్లక్షమో... సత్యదేవుని సన్నిధిలో పూర్తిగా పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయి. దేవస్థానం నిఘా విభాగం అధికారులు మొద్దు నిద్రపోతున్నారని పలువురు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# చరిత్ర సృష్టించే విధంగా తెలుగు పండుగ

**కడప, మే 16, పెన్ పవర్:** చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. తొలిసారి కడపలో నిర్వహిస్తున్న మహానాడుతో రాయల సీమలో నూతన %×%త్సాహం వస్తుందన్నారు.సీమకు సాగు నీళ్లిచ్చి, ఫ్యాక్షన్ ను అంతం చేశామని, పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ సాగుతో సీమ రూపు మారిందని వివరించారు.మే 27, 28, 29వ తేదీల్లో జరుగుతున్న మహానాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జరుగుతున్న తొలి మహానాడు అని చంద్రబాబు వివరించారు. గతంలో రాయలసీమలో తిరుపతి వంటి చోట్ల మహానాడు నిర్వహించినా....కడపలో తొలిసారి నిర్వహిస్తున్నామని చెప్పారు.అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొని 2024లో అధికారంలోకి వచ్చామని, ఏడాది కాలంలో అనుకున్న దానికంటే మెరుగైన పాలన అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర చర్చ జరగాలన్నారు.రాయలసీమ ప్రజల గుండెల్లో పార్టీ బలంగా ఉందని...దీనికి కారణం తెలుగుదేశం ఆవిర్భావం తరువాత ఆ ప్రాంతంలో వచ్చిన మార్పులే అని అన్నారు. రాయలసీయను పీడిస్తున్న ఫ్యాక్షన్ భూతాన్ని సమూలంగా అంతం చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని...ఫ్యాక్ష న్ పై అత్యంత కఠినంగా వ్యవహరించాం కాబట్టే నేడు సీమ నుంచి ఫ్యాక్షన్ ను పూర్తిగా తరిమేశాం అని సిఎం అన్నారు.టీడీపీ చేపట్టిన చారిత్రాత్మక చర్యలు ప్రజల గుండెల్లో ఉన్నాయని గుర్తు చేశారు. సీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలని మొదట ఎన్టీఆర్ సంకల్పం చేశారన్నారు. హంద్రీనీవా, గాలేరు - నగరి, తెలుగుగంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టీడీపీ హయాంలో చేపట్టినవే అని సిఎం గుర్తు చేశారు.ఎడారిగా మారుతున్న అనంతపురం జిల్లాకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి తాగు, సాగు నీరిచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సీమలో కరువుకు సమాధానం చెప్పామని....నేడు డ్రిప్ లేని ప్రాంతాన్ని రాయల సీమలో మనం చూడగలమా అని అన్నారు.2014 తర్వాత టీడీపీ పాలనలో రూ.12 వేల కోట్లకు పైగా నిధులను రాయలసీమలోనే సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు పెట్టి గొప్ప ఫలితాలు సాధించామని అన్నారు. ఒకవైపు కరువు సీమను సస్యశ్యామలం చేస్తూ మరోవైపు పారిశ్రామికీకరణకు పెద్దపీట




వేస్తున్నామన్నారు.కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్, నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్, కర్నూలులో ఓర్వకల్ హబ్, అనంతపురం జిల్లాలో కియా, విండ్ పవర్, సోలార్ ద్వారా సీమలో ప్రగతిని వేగవంతం చేశామన్నారు. తిరుమల, తిరుపతి అభివృద్ధి జరిగిందంటే టీడీపీ హయాంలోనే అన్న విషయం అందరికీ తెలుసని సిఎం అన్నారు. కడప, కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే అని గుర్తుచేశారు.టీడీపీ క్యాడర్ మంచి ఉత్సాహంతో పనిచేస్తున్నారని, ఈ సభ ద్వారా రాయలసీమలో నూతన ఉత్సాహం వస్తుందని చంద్రబాబు అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, పరిశ్రమలు, డెయిరీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హార్టికల్చర్ ద్వారా వచ్చే మార్పులతో రాయల సీమ ప్రజలు కోనసీమ రైతులను అధిగమిస్తారని...ఈ ఫలితాలు రానున్న 4 ఏళ్లలో చూస్తామని అన్నారు. పార్టీ నేతలు ఈ అంశాలు అన్నీ ప్రజల్లో చర్చించాలని అన్నారు.మహానాడుకు హాజరయ్యే ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు వసతి, రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చంద్రబాబు సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, నాలుగు దశాబ్దాల ప్రయాణంలో సాధించిన విజయాలు, నేడు ప్రభుత్వ విజయాలు మహానాడులో విస్తృతంగా చర్చించాలని సిఎం సూచించారు.మొదటి రోజు పార్టీ పరమైన అంశాలపై, రెండోరోజు ప్రభుత్వ పరంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించాలన్నారు. మూడో రోజు లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఉంటుందని, ఎక్కడ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారుకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అందరికీ అవగాహన కలిగించేలా తీర్మానాలు ఉండాలని చంద్రబాబు తెలిపారు. మినీ మహానాడును ఈ నెల 18, 19, 20వ తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో, 22, 23 వ తేదీల్లో పార్లమెంట్ల వారీగా నిర్వహించాలని చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు.

# అన్నీ పార్టీలు గోదావరి గట్టు రాజకీయాలేనా


**కాకినాడ, మే 16, (న్యూస్ పల్స్):** ఏపీలో ఎక్కడ ఎన్నికలొచ్చినా ఉభయగోదావరి జిల్లాలో నడిచే రాజకీయంపైనే అందరి దృష్టి ఉంటుంది. ఇక్కడ ఎవరు మెజారిటీ సీట్లు సాధిస్తే రాష్ట్రంలో అధికారంలోకి వారే రావడం పరిపాటిగా మారింది. అందుకే మొన్న టిడిపి అయినా, ఆ తర్వాత వైసిపి అయినా, ఇప్పుడు కూటమిలో జనసేన కలిసినా,.. ఈ జిల్లాలే టార్గెట్ గా సీట్లు అత్యధికంగా సాధించి అధికారంలోకి వచ్చాయి.అయితే ఇక్కడ గతం ఎంతో ఘన చరిత్ర ఉన్న బీజేపీ..ఇప్పుడు పూర్వ వైభవాన్ని సాధించేందుకు గోదావరి గట్టుపై కాషాయం జండా ఎగరేసేందుకు రాజకీయ వ్యూహాలకు పదును పెట్టిందన్న ప్రచారం ఊపందుకుంది. ఎందుకంటే గోదావరి జిల్లాల్లో వరుసగా కీలక పదవులు ఇస్తూ వస్తున్న బిజెపి అధిష్టానం, పార్టీలో పనిచేసిన సీనియర్ నేతలుగా మాత్రమే కాకుండా ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కో నేతను ఎంచుకొని కీలక సామాజిక వర్గాల్లో పట్టు సాధించే దిశగా ఇక్కడ అడుగులు వేస్తోందట.గోదావరి జిల్లాలో ప్రధానంగా కాపు, కమ్మ, క్షత్రియ సామాజిక వర్గాలతో పాటు బీసీ వర్గం కూడా అత్యధికంగా రాజకీయాల్లో ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీగా కమ్మ సామాజికవర్గానికి చెందిన దగ్గుబాటి పురందేశ్వరి గెలుపొందడం, ఆ తర్వాత ఆమె పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ప్రస్తుతం కీలకపాత్ర పోషిస్తున్నారు. అటు మిత్రపక్షమైన టీడీపీలో కూడా ఇదే సామాజిక వర్గం అత్యధికంగా ఉండడంతో బిజెపికి సపోర్ట్ వచ్చినట్లు అయింది.ఆ తర్వాత అనపర్తిలో కూడా బిజెపి జెండాను ఎగురవేసేందుకు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన గెలిచారు. అటు శ్రీకాకుళం నుంచి ఇటు పల్నాడు వరకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే నల్లమిల్లినే. ఇక నరసాపురం పార్లమెంట్లో పట్టు సాధించేందుకు బీజేపీ క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన భూపతి రాజు శ్రీనివాస వర్మకు నరసాపురం ఎంపీ సీటిచ్చి, ఆ తర్వాత కేంద్ర మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. భీమవరం నుంచి క్షత్రియ సామాజిక వర్గానికి పెద్దపీట వేయడంతో ఆ వర్గం అంతా తొలినుంచి బిజెపివైపే ఉందన్న టాక్ విన్పిస్తోంది.ఇక కీలకమైన కాపు సామాజిక వర్గాన్ని తమ వైపు తిప్పుకునేలా రాజమండ్రికి చెందిన సోము వీర్రాజు వంటి సీనియర్ నేతకు మరోసారి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సీనియారిటీకి పట్టం కట్టింది బీజేపీ. ఇక రాజ్యసభ సీటును పాక సత్యనారాయణకు కట్టబెట్టడంతో గోదావరి జిల్లాలోని బీసీ వర్గాలు ఫుల్ జోష్ లో ఉన్నాయట. పాక సత్యనారాయణ లాంటి మిత్రుడికి న్యాయం చేసేందుకు అటు సోము వీర్రాజు, ఇటు శ్రీనివాస వర్మలు ఇద్దరూ

బిజెపి అధిష్టానం వద్ద పావులు కదిపారన్న టాక్ విన్పిస్తోంది.ఇలా కమ్మ, కాపు, క్షత్రియ, రెడ్డి, బిసి సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలకు గోదావరి జిల్లాల నుంచి లోక్ సభ, రాజ్యసభ, కేంద్ర క్యాబినెట్, శాసనసభ, శాసనమండలిలోనూ సముచిత స్థానం కల్పిస్తూ..ఆయా జిల్లాల్లో బీజేపీ బలోపేతానికి పనిచేసేలా చాణిక్యత ప్రదర్శిస్తుందట అధిష్టానం. పొత్తులు ఉన్నా, లేకున్నా రాబోయే రోజుల్లో బిజెపి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తుందట.ఇలా బిజెపి లిస్టులో వరుసగా గోదావరి జిల్లాలోని సీనియర్ నేతలకు అదృష్టం దక్కుతుండడంతో నెక్ట్ ఎవరు, ఎవరిని ఆ అదృష్టం వరించబోతుందని ఇప్పుడు అందరూ చర్చించుకుంటున్నారట. ఎన్డీఏ కూటమి పొత్తులో ఉన్నప్పటికీ పార్టీ బలోపేతానికి ఖచ్చితమైన ప్రణాళికతో దూసుకెళ్తున్న బిజెపి అధిష్టానం..వరుస పదవులు ఇవ్వడం ద్వారా గోదావరి జిల్లాల్లో బలోపేతం అవుతుందా..? గోదారి గట్టుపై కమలం జెండా ఎగరవేయగలుగుతుందా అనేది పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# హాంకాంగ్, సింగపూర్‌లో కోవిడ్ కేసుల

**న్యూఢిల్లీ, మే 16, (న్యూస్ పల్స్)**

ఆసియా ఖండంలో కోవిడ్%-%19 మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. హాంకాంగ్, సింగపూర్ వంటి జనసాంద్రత అధికంగా ఉన్న నగరాల్లో కేసులు వేగంగా పెరుగుతున్నాయి. వేడి వాతావరణం సానుకూలంగా ఉన్నప్పటికీ, వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. దీనితో ఆరోగ్య అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ కొత్త వేవ్‌తో ఆసుపత్రుల్లో చేరికలు, తీవ్రమైన కేసులు, కొన్ని ప్రాంతాల్లో మరణాలు కూడా నమోదవుతున్నాయి. అధిక ప్రమాదంలో ఉన్న వ్యక్తులు బూస్టర్ డోసులు తీసుకోవాలని, ప్రజలు తమ టీకాలను తాజాగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.హాంకాంగ్‌లో కోవిడ్%-%19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి, ఇది 7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న ఈ నగరంలో ఆందోళన కలిగిస్తోంది. హాంకాంగ్ సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ (సీహెచ్‌పీ) కమ్యూనికబుల్ డిసీజ్ బ్రాంచ్ చీఫ్ ఆల్బర్ట్ ఆయు ప్రకారం, మే 3 నుంచి ఒక వారంలో కోవిడ్ పాజిటివిటీ రేటు ఈ ఏడాదిలో అత్యధిక స్థాయికి చేరింది. ఈ వారంలో 31 తీవ్రమైన కేసులు, మరణాలతోసహా నమోదయ్యాయి. ఇది గత రెండేళ్లతో పోలిస్తే తక్కువ అయినప్పటికీ, వైరల్ లోడ్, ఆసుపత్రిలో చేరికలు గణనీయంగా పెరిగాయి. జనసాంద్రత అధికంగా ఉన్న ఈ నగరంలో వైరస్ వ్యాప్తి వేగంగా ఉండటం, సామాజిక దూరం, మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలను తిరిగి అమలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.సింగపూర్‌లో కూడా కోవిడ్%-%19 కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. మే 3 నుంచి ఒక వారంలో కేసుల సంఖ్య 28% పెరిగి 14,200కు చేరగా, రోజువారీ ఆసుపత్రి చేరికలు 30% పెరిగాయి. సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఒక సంవత్సరం తర్వాత ఈ డేటాను విడుదల చేసింది, జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం, కొత్త వేరియంట్లు వంటి కారణాలు ఈ పెరుగుదలకు దోహదపడినట్లు తెలిపింది. అయితే, 2020%-%21 మహమ్మారి సమయంలో కంటే తీవ్రమైన కేసులు లేదా విస్తృత వ్యాప్తి సూచనలు లేవని స్పష్టం చేసింది. సింగపూర్ అధికారులు ప్రజలను బూస్టర్ డోసులు తీసుకోవాలని, రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు.చైనాలో కూడా కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి, దీనిని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీసీడీసీ) నిశితంగా గమనిస్తోంది. మే 4 వరకు ఐదు వారాల్లో ప్రధాన ఆసుపత్రులలో పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగింది. ఇది గత వేసవిలో నమోదైన గరిష్ట స్థాయివైపు సాగుతోంది. చైనా యొక్క జీరో%-%కోవిడ్ విధానం ముగిసినప్పటికీ, కొత్త వేరియంట్ల వ్యాప్తి, రోగనిరోధక శక్తి తగ్గడం వల్ల కేసులు పెరుగుతున్నాయని



నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా అధికారులు టీకా కార్యక్రమాలను ముమ్మరం చేయడం, ఆసుపత్రి సౌకర్యాలను సిద్ధం చేయడం వంటి చర్యలను చేపడుతున్నారుఈ కొత్త వేవ్ సామాజిక, ఆర్థిక రంగాలపై కూడా ప్రభావం చూపుతోంది. హాంకాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కోవిడ్ బారిన పడటం వల్ల తైవాన్‌లోని కావోసియుంగ్‌లో షెడ్యూల్ అయిన కచేరీలను రద్దు చేయాల్సి వచ్చింది, ఇది సాంస్కృతిక కార్యక్రమాలపై వైరస్ ప్రభావాన్ని చూపిస్తుంది. సింగపూర్‌లో ఆసుపత్రి చేరికలు పెరగడం వల్ల ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోంది, ఇది ఆర్థిక కార్యకలాపాలపై, ముఖ్యంగా పర్యాటకం, వాణిజ్య రంగాలపై ప్రభావం చూపవచ్చు. చైనాలో కేసుల పెరుగుదల, సప్లై చైన్‌లపై, అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది, ఎందుకంటే చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ కొత్త వేవ్‌ను ఎదుర్కొనేందుకు ఆరోగ్య నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.బూస్టర్ డోసులు: 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తప్పనిసరిగా బూస్టర్ షాట్లు తీసుకోవాలి. హాంకాంగ్, సింగపూర్‌లో టీకా కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, సామాజిక దూరం పాటించడం వైరస్ వ్యాప్తిని తగ్గిస్తుంది.ఆసుపత్రి సన్నద్ధత: ఆసుపత్రులు అదనపు బెడ్స్, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరాను సిద్ధం చేస్తున్నాయి.పరీక్షలు: స్వీయ%-%పరీక్ష కిట్లు, రెగ్యులర్ ఆర్‌టీ%-%పీసీఆర్ టెస్టింగ్‌ను పెంచడం ద్వారా కేసులను త్వరగా గుర్తించవచ్చు.భారత్‌లో ప్రస్తుతం కోవిడ్ కేసులు తక్కువగా ఉన్నప్పటికీ, ఆసియాలోని ఈ పరిణామాలు భారత ఆరోగ్య వ్యవస్థను అప్రమత్తం చేస్తున్నాయి. భారత్ 2020%-%2022లో కోవిడ్ మహమ్మారి సమయంలో గణనీయమైన నష్టాన్ని చవిచూసింది, దీనివల్ల టీకా కార్యక్రమాలు, ఆసుపత్రి సౌకర్యాలను మరింత బలోపేతం చేయడం అవసరం. భారత్‌లో కోవాక్సిన్, కోవిషీల్డ్ వంటి టీకాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. కానీ బూస్టర్ డోసులపై ప్రజల్లో అవగాహన పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో టెస్టింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం కీలకం.

# ఇప్పటి నుంచే పక్కా ప్లాన్..

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్షేత్రస్థాయిలో పరిస్థితి అవగతమయినట్లుంది. కిందిస్థాయిలో క్యాడర్ కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, జనంలోకి వెళ్లడానికి జంకుతున్నారన్న అభిప్రాయానికి వచ్చి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు కనపడుతుంది. ఏడాది పాలన పూర్తయిన నాటి నుంచి ఇక జోరుగా హామీల అమలుకు కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఈ మేరకు నిన్న జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో తన మనసులో మాట చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు. జమిలి ఎన్నికలకు కేంద్ర ప్రభుత్వం వెళ్లినా ఈసారి కూడా పెద్ద సంఖ్యలో స్థానాలను కూటమి సాధించాలంటే ఇచ్చిన హామీలను అమలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ ఏడాది జూన్ పన్నెండో తేదీ నాటికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టి ఏడాది పూర్తవుతుంది. ఆరోజున లక్షమందికిపైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి తేదీలతో త్వరలో క్యాలెండర్ ను విడుదల చేయనున్నారు. ఏడాది పొడవునా ఏ ఏ హామీలు ఏ తేదీన అమలు చేయనున్నామో స్పష్టంగా ప్రజల ముందు ఉంచి వారికి ఖచ్చితమైన సమాచారం అందచేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. ఆరు నూరైనా ఆరోజు ఆ హామీని అమలు చేసేలా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేయనున్నారు. అందుకు అవసరమైన నిధులను కూడా రెడీ చేసుకునేందుకు అధికారులకు కొంత సమయం ఇవ్వాలని నిర్ణయించారు. మరో రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు. అయితే ఏ నెల నుంచి అమలు చేస్తారరన్నదానిపై ఇంకా స్పష్టత లేకున్నా త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జిల్లా స్థాయిలో ప్రవేశపెట్టాలని రెడీ అయిపోయినట్లే కనిపిస్తుంది. దీపం పథకం ఇచ్చే మూడు సిలిండర్లకు సంబంధించి ముందుగానే నగదును లబ్దిదారుల ఖాతాలోనే విడుదల చేయాలని నిర్ణయించారు. సిలిండర్ బుక్ చేసుకున్నారా? లేదా? అన్నది సంబంధం లేకుండా ముందుగానే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు. చాలా మందికి డబ్బులు పడటం లేదన్న ఫిర్యాదులు వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల లేకుండా అన్ని రకాలుగా గ్రౌండ్ ను చంద్రబాబు ప్రిపేర్ చేస్తున్నారు. ఈ సారి కూటమితోనే ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకు తగినట్లుగా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటునట్లే కనపడుతుంది. ఇలా చంద్రబాబు జగన్ పాదయాత్ర చేసినా తన పథకాలతో జనాన్ని తన వైపునకు తిప్పుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు నిర్ణయించి ఈ మేరకు ముందుకు వెళుతున్నారు.



మహిళల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేలా ఇటు ఉచిత బస్సు పథకం, అటు దీపం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంతో పాటు ఓటు బ్యాంకు కూడా పటిష్టపర్చేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పాక్ – భారత్ ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడంతో మోదీ ప్రభుత్వం ఎప్పుడైనా ఎన్నికలకు వెళ్లే అవకాశముందని కూడా చంద్రబాబు అనుమానిస్తున్నారు. జమిలి ఎన్నికలు 2027 లేదా 2028 లో వచ్చినా ప్రజల్లో అసంతృప్తి

# వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (%ూమీూా%), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు.

ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించర్నా. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

# మన మిత్రలో మరిన్ని సేవలు

**విజయవాడ, మే 16, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లబిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి




నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి.
వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదులు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబంధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

# మాటల్లో సరే... చేతలేవి...

**నెల్లూరు, మే 16, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఈసారైనా నాయకులకు గుర్తింపు, గౌరవం ఇస్తారా? అదే ఇప్పుడు పార్టీలో చర్చ జరుగుతుంది. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు జగన్ నాయకులకు ప్రజల్లో గౌరవం లేకుండా చేసిపారేశారు. వాలంటీర్లను తెచ్చి పెట్టి ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారు. ఏ పని కావాలన్నా వాలంటీర్లే ఉండటంతో ఎమ్మెల్యేలతో పని లేకుండా పోయింది. తానే తాడేపల్లి ప్యాలెస్ నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుండటంతో ప్రజలకు, నేతలకు మధ్య కనెక్షన్ కట్ అయింది. జగన్ తనను చూసి జనం ఓటేయాలన్న అత్యాశతో ఎమ్మెల్యేలను గత ఐదేళ్ల పాటు నొక్కి పెట్టారు. అదే ఆయన ఓటమికి కారణమయింది. మొన్నటి ఎన్నికల్లో జనం వద్దకు వెళ్లి తమకు ఓట్లు వేయాలని అడిగేందుకు కూడా ఎమ్మెల్యేలకు అవకాశం లేకుండా పోయింది. జగన్ ను చూసి ఓటేయాలని అనుకున్నప్పటికీ అంతకు మించి చంద్రబాబు ఎన్నికల హామీలు ఇవ్వడంతో జనం అటువైపు చూశారు. అయినా నలభై శాతం ఓటు బ్యాంకు వైసీపీకి వచ్చింది. ఇదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత బలంతో ఒక్క చోట కూడా గెలవలేకపోయారు. ఎమ్మెల్యేల ప్రమేయం ఉండి ఉన్నా, కార్యకర్తలతో సంబంధాలు న్నా ఇంత పార్టీకి డ్యామేజీ జరిగి ఉండేది కాదన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. జగన్ ఓటమి పాలయిన తర్వాత కూడా తన పద్ధతిని మార్చుకోలేకపోతున్నారంటున్నారు. అధికారంలో లేకపోయినా వైసీపీ స్థానిక నాయకత్వానికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగానే ఎంపిక చేసి జనంలోకి పంపితే బాగుంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. అలా జరగకుండా తాను పాదయాత్రతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తేవాలని భావిస్తే మాత్రం మరోసారి భంగపాటు తప్పదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియామకానికి కూడా జగన్ ఆసక్తి చూపడం లేదంటే ఆయన ఇంకా తన ఫొటోను నమ్ముకుని ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నట్లుంది. అదే జరిగితే ఈసారి ఎన్నికల్లోనూ అరకొర సీట్లు వస్తాయని చెబుతున్నారు. జగన్ తాను మారారని చెబుతున్నప్పటికీ చేతల్లో మాత్రం కనిపించడం లేదన్నది వైసీపీ నేతల నుంచి వినిపిస్తున్న టాక్. మరి జగన్ ఇకనైనా మారి నాయకులకు గౌరవం కల్పిస్తేనే అధికారం అందుకునే అవకాశాలుంటయంటున్నారు.

# కేంద్ర సంస్థల పనులు ఎప్పుడు...

## 41 సంస్థలు....300 ఎకరాలు

**గుంటూరు, మే 16, పెన్ పవర్:** రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అమరావతి రాజధాని ప్రాంతంలో నలభై ఒక్క సంస్థలకు 300 ఎకరాలు పైగా కేటాయించినా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని పనులను పక్కన పెట్టడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ముందుకు రాలేదు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది గడుస్తున్నా, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి రాజధాని పనులకు శంకుస్థాపనచేసినప్పటికీ ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వ సంస్థలు వాటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మరోసారి లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. నేరుగా ఆ యా సంస్థలకు లేఖ రాయాలని భావిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని భావిస్తుంది. సత్వరమే కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం పనులు ప్రారంభించకపోతే తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లే అవకాశముందని కూడా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలంటే వాటికి పరిపాలన సంబంధమైన అనుమతులు ఇవ్వాలి. నిధులు కూడా కేటాయించాలి. అందుకే జాప్యం జరుగుతుందని కూడా కొందరు సమాచారం అందిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీలోని కూటమి పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు కూడా ఆయాకేంద్ర ప్రభుత్వ సంస్థలకు వెళ్లి పనుల పురోగతిని గురించి ప్రశ్నిస్తున్నారని తెలిసింది. రాజధాని అమరావతిలోని తుళ్లూరు, రాయపూడి తదితర ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించింది. కొన్ని స్థ నిర్మాణాలు నిలిచిపోయినవి కూడా ఉన్నాయి. రాయపూడి పరిధిలోని జువలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు కేటాయించిన రెండు ఎకరాలు స్థలం, ప్రహరీ గోడల వరకే పరిమితమైంది. ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ కార్యాలయం భవన నిర్మాణ పనులు కూడా అరకొరగా సాగుతున్నాయి. రాజధాని ప్రాంతంలో మొత్తం 114 ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలకు ప్రభుత్వం 1,277 ఎకరాలను కేటాయించింది. అందులో 41 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, శాఖలు, కార్యాలయాలకు 300 ఎకరాలు కేటాయించింది. స్థలాలు కేటాయించి తొమ్మిదేళ్లు పైగానే అయినా ఇంత వరకూపనులు ప్రారంభించకపోవడంపై విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అమరావతి నిర్మాణాలతో పాటు వీటి పనులను కూడా వీలయినంత త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలుకోరుతున్నారు. రిజర్వ్ బ్యాంక్, సిఏజి, సిబిఐ, నేవీ, ఆర్మీ, పోస్టల్ , ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసి, ఆయిల్ సంస్థలు, హడ్కో, ఫ్యాషన్ టెక్నాలజీ, కేంద్రీయ విద్యాలయాలు, పలు సాంకేతిక సంస్థలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలు చేపట్టకపోవడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి

# జీరో గోల్డ్ బిజినెస్ తో నయా దందా

**విజయవాడ, మే 16, పెన్ పవర్: :** జీఎస్టీ పన్నులు లేవు, తరుగు ఉండదు.. కారుచౌకగా ఆభరణాలు అని ప్రచారం చేస్తే ఎవరైనా ఎగబడకుండా ఉంటారా%ొ% సరిగ్గా ఈ బలహీనత మీదే విజయవాడలో జీరో బిజినెస్ గోల్డ్ దందా నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందనే ఆశపడితే అసలు బంగారానికే ఎసరు పెడుతున్నారు. బెజవాడలో బంగారం కొనే ముందు ఒకటి పదిసార్లు ఆలోచించి కొనాల్సిన పరిస్థితులు ఉన్నాయి. జీఎస్టీ లేకుండా తరుగు తక్కువకు బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కక్కుర్తి పడితే నిలువునా ముంచేస్తారు. విజయవాడ కేంద్రంగా జరుగుతున్న ఈ మోసాలపై ప్రభుత్వ యంత్రాంగాలు కూడా దృష్టి పెట్టడం లేదు. బంగారం అమ్మకాల్లో వ్యాపారులు రకరకాల లెక్కలు చెప్పి ఆభరణాలకు ధరలు నిర్ణయిస్తుంటాయి. వీటి హేతుబద్ధత గురించి సరైన నిర్వచనాలు మాత్రం ఉండవు. బడా షోరూమ్‌లలో ఆభరణాలను కొనుగోలు చేస్తే తరుగు, మజూరీ, జీఎస్టీ పేరుతో కొంత అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ క్రమంలో విజయవాడ హోల్ సేల్ మార్కెట్‌లలో కొత్త దందా నడుస్తోంది. బంగారు ఆభరణాల విక్రయాల్లో విజయవాడ గవర్నర్‌పేట మార్కెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు ఉంది. జైహింద్ మార్కెట్‌లో ఉండే బంగారు దుకాణాల్లో గుట్టలుగుట్టలుగా ఆభరణాలను విక్రయిస్తుంటారు. షోరూమ్‌లలో ఉండే డిజైన్ల కంటే వందల సంఖ్యలో ఎక్కువగా ఆభరణాలు ఇక్కడ లభిస్తాయి. దీంతో పెళ్లిళ్లు, శుభకార్యాలతో పాటు ఆభరణాలపై పెట్టుబడి పెట్టే వారు హోల్‌సేల్ బంగారు ఆభరణాల దుకాణాల్లో నగలను కొనుగోలు చేస్తుంటారు. ఈ దుకాణాల్లో నిత్యం కోట్లలో టర్నోవర్ జరుగుతుంది. విజయవాడలో బంగారం కొనేటపుడు కాస్త ముందు వెనుక ఆలోచించి కోవాలి. కార్పొరేట్ షోరూమ్‌ల మాదిరి తాము పన్నులు వసూలు చేయమని స్థానిక వ్యాపారులు ప్రచారం చేసుకోవడంతో ఈ దుకాణాల్లో కొనుగోళ్లు భారీగా జరుగుతుంటాయి. విజయవాడకు చెందిన ఓ మహిళ ఇటీవల జైహింద్ కాంప్లెక్స్ హోల్‌సేల్ ఆభరణాల దుకాణంలో సుమారు రూ. 5లక్షల ఖరీదు చేసే ఆభరణాన్ని కొనుగోలు చేశారు. కొద్ది రోజుల తర్వాత ఆ ఆభరణంపై రుణం తీసుకునేందుకు బ్యాంకును సంప్రదించడంతో దాని విలువ మూడు లక్షలకు మించదని తేల్చడంతో షాక్‌కు గురయ్యారు. దీంతో దుకాణదారుడిని ప్రశ్నిస్తే కొనుగోలు చేసిన ఆభరణంలో రాళ్ల బరువు మినహాయిస్తే బంగారం బరువు అంతే ఉంటుందని నింపాదిగా చెప్పారు. 52 గ్రాముల బరువు ఉన్న ఆభరణానికి రూ. 4.94లక్షల ధరగా నిర్ణయించి, బేరసారాల తర్వాత మహిళకు రూ. 4.70 లక్షలకు విక్రయించారు. ఆభరణాన్ని విక్రయించే సమయంలో 52.5 గ్రాముల బరువుకు రూ. 9వేల చొప్పున ధర వసూలు చేశారు. బ్యాంకులో ఆభరణం విలువను లెక్కించే సమయంలో ఆభరణంలో దాదాపు 13 గ్రాములు రాళ్ల బరువు ఉన్నట్టు అప్రైజర్ తేల్చాడు. బంగారు ఆభరణంలో ఉన్న 9 పెద్ద పూసలు ఒక్కోటి 0.750 మిల్లీ గ్రాములు, మిగిలిన రాళ్లు కలిపి 12 నుంచి 13 గ్రాముల బరువు ఉంటాయని ఆభరణం అసలు బరువు 38 గ్రాముల్లోపు ఉంటుందని లెక్కించాడు. ఈ వ్యవహారంలో 13 గ్రాముల రాళ్ల బరువుకు కూడా రూ. 9వేల చొప్పున బంగారం ధరను వసూలు చేసిన దుకాణదారుడు వారికి జీఎస్టీ రూపంలో లబ్ది కలిగించినట్టు నమ్మించాడు. తాను తరుగు రెండు శాతం లోపు మాత్రమే తీసుకున్నామని చెప్పాడు. కొనుగోలు చేసిన ఆభరణం అసలు బరువు లెక్క మాత్రం చెప్పలేదు. బ్యాంకు లెక్కలో 38గ్రాములు మాత్రమే బరువు తేలడంతో హోల్‌సేల్ లెక్క తేల్చాలని బాధితులు దుకాణం యజమానిని ప్రశ్నించారుబంగారు ఆభరణాల తయారీలో తరుగు 18శాతం వరకు ఉంటుందని, మేకింగ్ ఛార్జీలు, డిజైనింగ్ ఛార్జీలు, జీఎస్టీతో పాటు రాళ్ల బరువు క్యారెట్‌లలో లెక్కించినా తాము హోల్‌సేల్‌గా విక్రయించిన ధర కంటే ఎక్కువే అవుతుందని నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా లెక్కిస్తారని సాధారణ రంగురాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయరని ప్రముఖ దుకాణాలు స్పష్టత ఇచ్చాయి. ఈ క్రమంలో అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు నిరాకరించడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. రాళ్ల బరువుతో కలిపి ఆభరణం విలువను లెక్కించడం, హోల్‌సేల్ పేరుతో ఆభరణంలో బంగారం బరువును లెక్కలో చూపకుండా రాళ్ల బరువుతో కలిపి మొత్తం బరువును లెక్కించడంపై పోలీసులు దుకాణదారుడిని ప్రశ్నించడంతో దుకాణదారుడు వివాదాన్ని ముగిస్తామని దారికొచ్చారు. కొనుగోలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని చెప్పడంతో వివాదం ముగిసింది. బంగారు ఆభరణాల కొనుగోలులో ధరల విషయంలో నాలుగైదు చోట్ల విచారించడంతో పాటు ధరను లెక్కించే సమయంలో ఆభరణాల్లో రాళ్ల బరువును విడిగా తెలుసుకోక పోతే నిండా మునుగుతారు. నిత్యం కోట్లాది రుపాయలు లావాదేవీలు జరిగే చోట జీఎస్టీలు, బిల్లులు లేకుండా ఆభరణాల విక్రయాలు యథేచ్ఛగా జరగడం సందేహాలకు తావిస్తోంది. లీగల్ మెట్రాలజీ, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖలకు తెలిసే నగరంలో ఈ జీరో బిజినెస్ గోల్డ్ దందా సాగుతుందనే అనుమానాలు ఉన్నాయి. ఎప్పుడైనా బాధితులు మోసాలను గుర్తించినపుడు వారి డబ్బు వెనక్కి ఇచ్చేసి గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు. సాధారణ రంగు రాళ్లకు బంగారంతో సమానంగా ధర వసూలు చేయడం, అదే ఆభరణం బరువుగా నిర్ధారిస్తూ వాటికి సర్టిఫికెట్లను సైతం జారీ చేస్తుండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ఆ రెండు జట్లకు ఫుల్ హ్యాపీ.. ఐపీఎల్ ఆడేందుకు వెస్టిండీస్ ప్లేయర్లకు లైన్ క్లియర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉద్రిక్తల పరిస్థితుల మధ్య ఐపీఎల్ 2025కి గ్యాప్ రావడంతో షెడ్యూల్ జూన్ 3 వరకు పొడిగించాల్సి వచ్చింది. దీంతో ఫారెన్ ప్లేయర్ల విషయంలో గందరగోళం ఏర్పడింది. విదేశీ ప్లేయర్లు ఐపీఎల్ లో ఆడతారా లేదా అనే విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. అయితే క్రికెట్ వెస్టిండీస్ మాత్రం తమ ప్లేయర్లను ఐపీఎల్ ఆడుకోవడానికి పర్మిషన్ ఇచ్చి గుడ్ న్యూస్ చెప్పింది. షెడ్యూల్ ప్రకారం వెస్టిండీస్ ఈ నెల 21 నుంచి ఐర్లాండ్ తో మూడు వన్డేల సిరీస్.. మే 29 నుంచి ఇంగ్లాండ్ తో మూడు వన్డే సిరీస్ ఆడనుంది. వెస్టిండీస్ ఆడబోయే ఈ సిరీస్ లకు ఐపీఎల్ షెడ్యూల్ క్లాష్ అవుతుంది. మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు వెస్టిండీస్ ప్లేయర్లు ఆడాలని రిక్వెస్ట్ చేయగా.. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయం గుజరాత్ టైటాన్స్ (GT), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వంటి జట్లకు కలిసి వస్తుంది. ప్రస్తుతం వెస్టిండీస్ వన్డే స్క్వాడ్ లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్, షామర్ జోసెఫ్ మాత్రమే ఉన్నారు. లక్నో సూపర్ జయింట్స్ షామర్ జోసెఫ్ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ విండీస్ పేసర్ మిగిలిన ఐపీఎల్ మ్యాచ్ లకు దూరమైనా లక్నో పెద్దగా నష్టపోయేదేమీ ఏమీ ఉండదు. రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఆ ఆయా జట్లకు కీలక ప్లేయర్లు. గుజరాత్ టైటాన్స్ తరపున రూథర్‌ఫోర్డ్ ఈ సీజన్ లో కీలక ఇన్నింగ్స్ లు ఆడాడు. 11 మ్యాచ్ ల్లో 159 స్ట్రైక్ రేట్‌తో 299 పరుగులు చేసి మిడిల్ ఆర్డర్ లో గుజరాత్ కు విలువైన పరుగులు చేశాడు. రూథర్ ఫోర్డ్ ఆల్ రౌండర్ అయినప్పటికీ, జట్టు అతన్ని ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఎక్కువగా ఉపయోగించుకుంది. ఇక షెపర్డ్ విషయానికి ద

రాయల్ ఛాలెంజర్స్ తరపున లోయర్ ఆర్డర్ లో తన పవర్ హిట్టింగ్ తో మ్యాచ్ విన్నర్ గా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి ఐపీఎల్ లోనే సెకండ్ ఫాస్టెస్ట ఫిఫ్టీ నమోదు చేశాడు.

ఐపీఎల్ 2025లో మొత్తం ఎనిమిది మంది వెస్టిండీస్ ఆటగాళ్లు ఉన్నారు. రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, రోవ్‌మన్ పావెల్, నికోలస్ పూరన్, షమర్ జోసెఫ్, షిమ్రాన్ హెట్‌మైర్ ఆడుతున్నారు. వీరిలో రూథర్‌ఫోర్డ్, షెపర్డ్, జోసెఫ్ మాత్రమే వన్డే జట్టులో స్థానం దక్కించుకున్నారు. వెస్టిండీస్ వన్డే జట్టులో జాన్ కాంప్‌బెల్ ను రూథర్‌ఫోర్డ్ స్థానంలో..జెడియా బ్లేడ్స్‌ను షెపర్డ్ స్థానంలో ఎంపిక చేశారు. ఐపీఎల్ రీ షెడ్యూల్ సోమవారం (మే 13) ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తమ తొలి మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ తలపడనుంది. శనివారం (మే 17) బెంగళూరు లోని చిన్న స్వామీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మే 29 నుంచి ప్లే ఆఫ్స్ మ్యాచ్ లు.. జూన్ 3 న ఫైనల్ జరగనుంది.

## ఢిల్లీకి భారీ ఊరట.. యార్కర్ల వీరుడికి బంగ్లాదేశ్ బోర్డు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్ ల కోసం బంగ్లాదేశ్ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్ జట్టులో చేరతాడా లేదా అనే విషయంలో సస్పెన్స్ వీడింది. అతను ఐపీఎల్ లోని మిగిలిన మ్యాచ్ లు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున ఆడనున్నాడు. జాతీయ జట్టు తరపున మ్యాచ్ లు ఉన్నప్పటికీ అతనికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐపీఎల్ ఆడుకోమని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శుక్రవారం (మే 16) ఈ బంగ్లా పేసర్ కు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇచ్చింది. దీంతో ఢిల్లీ త్వరలోనే ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరతాడు. వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం ఆదివారం (మే 18) ఈ బంగ్లా ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ జట్టులో చేరనున్నట్టు సమాచారం. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్ ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ షెడ్యూల్ లో భాగంగా తొలి మ్యాచ్ శనివారం (మే 17) షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఈ సిరీస్ కోసం స్క్వాడ్ లో ఎంపికైన ముస్తాఫిజుర్.. ఐపీఎల్ ఆడడనే వార్తలు వచ్చాయి. మ్యాచ్ కోసం అతను యూఏఈ కి వెళ్ళాడట. అయితే ఇంతలో బంగ్లా బోర్డు ముస్తాఫిజుర్ కు ఐపీఎల్ ఆడేందుకు అనుమతిని ఇవ్వడంతో యూఏఈ నుంచి ఇండియాకు రానున్నాడు. నలుగురు ఫారెన్ ప్లేయర్స్ ఢిల్లీ జట్టును వదిలి వెళ్లడంతో ఢీలా పడిన క్యాపిటల్స్ కు ఇది ఊరట కలిగించే విషయం. ఐపీఎల్ 2025రీ స్టార్ట్ కు ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ దూరమయ్యాడు. అతని స్థానంలో బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ. 6 కోట్లకు ముస్తాఫిజుర్ ఢిల్లీ జట్టులో చేరనున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.2 కోట్లతో ఆక్షన్ లోకి వచ్చినా ముస్తాఫిజుర్ అన్ సోల్డ్ గానే మిగిలిపోయాడు. బంగ్లాదేశ్ తరఫున ముస్తాఫిజుర్ 106 టీ20ల్లో 132 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ఆడిన 11 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది.

## థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 టోర్నీలో ఇండియా షట్లర్లకు నిరాశే



**హైదరాబాద్ పెన్ పవర్:** థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్%-%500 టోర్నీలో ఇండియా షట్లర్ల పోరాటం ముగిసింది. గురువారం జరిగిన విమెన్స్ సింగిల్స్‌లో ఉన్నతి హుడా 14%-21, 11-%21తో పోర్న్‌పావీ చోచువాంగ్ (థాయ్‌లాండ్) చేతిలో, మల్విక బన్సోద్ 12%-21, 16-%21తో రట్చనోక్ ఇంతనాన్ (థాయ్‌లాండ్) చేతిలో, ఆకర్షి కశ్యప్ 9%-21, 14-%21తో సుపనిదా కటెతోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో కంగుతిన్నారు.దమెన్స్ సింగిల్స్‌లో తరుణ్ మానేపల్లి 14%-21, 16-%21తో అండెర్స్ అంటోన్‌సెన్ (డెన్మార్క్) చేతిలో పరాజయం చవిచూశాడు. విమెన్స్ డబుల్స్‌లో ట్రిసా%-%గాయత్రి గోపీచంద్ 20%-22, 14-%21తో రుయ్ హిరోకమి%-%సయకా హొబరా (జపాన్) చేతిలో ఓడారు.

## క్వీన్ ఇన్ గ్రీన్: యుక్తి థరేజా స్టైల్స్ ది స్పాట్‌లైట్



## దారి తప్పి అడవిలో చిక్కుకున్న కమల్-శ్రుతి హాసన్!



విశ్వనటుడు కమల్ హాసన్, శింబు, త్రిష ప్రధాన పాత్రల్లో మణిరత్నం 'థగ్ లైఫ్' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. అన్ని పనులు పూర్తి చేసి జూన్ లో చిత్రాన్ని రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని దశాబ్ధాల తర్వాత కమల్-మణిసార్ కాంబినేషన్ లో రిలీజ్ అవుతున్న చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతోనూ మంచి బజ్ క్రియేట్ అయింది. చిత్రీకరణలో భాగంగా అటవీ ప్రాంతం లోనూ చాలా సన్నివేశాలు చిత్రీకరించారు. చీమలు దూరని చిట్టడివి..కాకులు దూరని కారడివిలో కొన్ని కీలకమై ఎపిసోడ్స్ షూట్ చేసారు. అయితే ఈ సమయంలో కమల్ హాసన్, శ్రుతి హాసన్ అడవిలో దారి తప్పినట్లు తాజాగా వెల్లడించారు. దారి తప్పి దాదాపు 30 మైళ్లు నడుచుకుని వెళ్లిపోయినట్లు తెలిపారు.అంత దూరం నడిచిన తర్వాత ఓ గొర్రెల కాపరి కనిపించడంతో అడవి నుంచి బయటకు ఎలా వెళ్లాలో తెలుసుకుని..అతడి సహాయంతో బయట పడినట్లు తెలిపారు. ఇంత వరకూ ఈ విషయాన్ని కమల్ ఎక్కడా రివీల్ చేయలేదు. సాధారణంగా ఇలాంటి విషయాలు సోషల్ మీడియాలో తిరిగి ఇంటికొచ్చాక షేర్ చేసు కుంటారు. కానీ కమల్ మాత్రం గోప్యంగా ఉంచారు. రిలీజ్ సమయం దగ్గర పడటంతో విషయాన్ని చెప్పి తగ్ లైఫ్ అటెన్షన్ డ్రా చేసారు.ప్రస్తుతం కమల్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. అప్పుడప్పుడు నటీనటులకు ఈరకమైన అనుభవాలు సహజం. దట్టమైన అటవిలో షూటింగ్ అంటే కొంత రిస్క్ తో కూడకున్నదే. సెట్స్ వేసి చేసే వెసులు బాటు ఉన్నా రియలిస్టిక్ ఎక్స్ పీరియన్స్ కోసం ఒరిజినల్ లోకేష్ పై ఆసక్తి చూపిస్తారు. అందులో మణిరత్నం స్పెషలిస్ట్. ఆయన సినిమాలన్నీ ఒరిజినల్ లొకేషన్స్ లోనే ఉంటాయి. సెట్లు వేయడం అన్నది చాలా అరుదు.

## వామికా గబ్బి ఎల్లో లుక్ వైరల్‌గా మారింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com